# సాక్షి 24|7


శ్రీకాకుళం

గురువారం 4-1-2018





## నేడు జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు



- ఇచ్ఛాపురం 'జన్మభూమి' సభకు హాజరు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఇచ్ఛాపురంలో జరిగే ఐదో విడత జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. జిల్లాలో మరెక్కడా పర్యటించకుండా విశాఖ నుంచి నేరుగా హెలికాప్టర్‌లోనే ఇచ్ఛాపురం వెళ్తారు. ముఖ్యమంత్రి వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి పితాని సత్యనారాయణ వస్తారు.

**బాబు పర్యటన ఇలా..**

ఉదయం గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి, విశాఖపట్నం చేరుకుంటారు. మధ్యాహ్నం 12.40 గంటలకు విశాఖపట్నం నుంచి హెలికాప్టర్ ద్వారా ఇచ్ఛాపురంలోని జ్ఞాన భారతీ ఇంగ్లిషు మీడియం స్కూల్ వద్దకు చేరుతారు. 1.55 గంటలకు ఇచ్ఛాపురం, అక్కడ నుంచి 2 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని సభా వేదిక వద్దగు రోడ్డు మార్గం ద్వారా చేరుకొని 4.30 గంటల వరకు జన్మభూమి సభలో పాల్గొంటారు. అనంతరం హెలికాప్టర్‌లో విశాఖ వెళ్లిపోతారు.

# నేరెడీ.. సర్కారుదే లేట్!



భామిని మండలంలోని నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ట్రిబ్యునల్ సాంకేతిక కమిటీ సభ్యులు (ఫైల్)

- నేరడి బ్యారేజీ నిర్మాణానికి ఒడిశా అభ్యంతరం
- సుప్రీంకోర్టులో స్పెషల్‌లీవ్ పిటిషన్ దాఖలు
- సమస్యల పరిష్కారానికి సానుకూల చర్చలే మార్గం
- సీఎం స్థాయిలో చర్చలకు ప్రభుత్వంలో కానరాని చొరవ
- చొరవ చూపిస్తే అవి తేలిపోయే సమస్యలే: ధర్మాన

**ఏటా 57 టీఎంసీల నదీజలాలు... సద్వినియోగం చేసుకోవాలంటే వంశధార స్టేజ్–2 ఫేజ్–2 ప్రాజెక్టు ఒక్కటే మార్గం!**

దీనికి నేరడి బ్యారేజీ ఆయువుపట్టు! దీన్ని నిర్మించుకోవచ్చని వంశధార నదీజలాల ట్రిబ్యునల్ గత ఏడాది సెప్టెంబరు 13వ తేదీన తీర్పు ఇచ్చింది! మూడు నెలల్లోగా అభ్యంతరాలు లేకుంటే గెజిట్‌లో ప్రచురించడమే తరువాయి! కానీ ఆఖరి నిమిషంలో ఒడిశా ఎప్పటిలాగే కొన్ని అభ్యంతరాలతో పిటిషన్ వేసింది! అదే ఆ సమయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం ఒడిశా ప్రభుత్వంతో సానుకూల చర్చలకు సద్వినియోగం చేసుకుంటే కథ వేరేగా ఉండేదని సగటు సిక్కోలు ప్రజల అభిప్రాయం! కానీ అలా జరగలేదు. అంతేకాదు ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్‌ఎల్‌పీ)ను ఒడిశా దాఖలు చేసింది.

సాక్షి ప్రతినిధి–శ్రీకాకుళం:

ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల మధ్య దశాబ్దాల నాటి జలవివాదం ట్రిబ్యునల్ తీర్పుతో తెరపడిందని భావించినప్పటికీ అదింకా నానుతూనే ఉంది. వంశధార నది ఒడిశాలోని తూర్పు కనుమల్లో జన్మించి దాదాపు 154 కి.మీ. పొడవున ఆ రాష్ట్రంలోనే ప్రవహిస్తోంది. తర్వాత ఒడిశా–ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో 29 కి.మీ. ప్రవహించిన తర్వాత భామిని మండలంలోని బత్తిలికి సమీపంలో మన జిల్లాలోకి ప్రవేశిస్తోంది. జిల్లాలో కూడా 82 కి.మీ. పొడవున ప్రవహించి కళింగపట్నం వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. ఈ నదిలో ఏటా సగటున 115 టీఎంసీ నీరు ప్రవహిస్తోందన్న కేంద్ర జలవనరుల శాఖ

2లో▸



మాట్లాడుతున్న నందమూరి లక్ష్మీపార్వతి. చిత్రంలో ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, అంధవరపు సూరిబాబు

## చంద్రబాబు బుద్ధి మారలే

- ప్రజలకు చెప్పేది ఒకటి, చేసేది మరొకటి
- పోలవరం కమీషన్ల కోసం ప్రత్యేక హోదా తాకట్టు
- అవినీతి పాలనతో అధః పాతాళానికి రాష్ట్రాభివృద్ధి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి విమర్శ
- చంద్రబాబు నీతి నేతిబీరలో నెయ్యి చందం: కృష్ణదాస్
- ప్రభుత్వ పాలనకు 'జగడాల జన్మభూమి' దర్పణం : రెడ్డి శాంతి

శ్రీకాకుళం అర్బన్: అలవిగాని ఆరొందల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత ఏ ఒక్కటీ నెరవేర్చని విషయాన్ని ప్రజలు గ్రహించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. అధికారం కోసం నాడు పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కే కాదు ప్రజలకూ వెన్నుపోటు పొడిచిన ఘన చరిత్ర ప్రపంచంలో చంద్రబాబు ఒక్కడికే సొంతమని విమర్శించారు. వయస్సు పెరిగిన కొద్దీ మార్పు వస్తుందని ప్రజలు భ్రమ పడవద్దని, ఆయన బుద్ధి ఎప్పుడూ మారని రీతి అని వ్యంగ్యంగా అన్నారు. శ్రీకాకుళంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. చంద్రబాబు చెప్పేదొకటి, చేసేది మరొకటి అన్నారు. తొలినుంచీ ఆయన అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్‌గా

2లో▸

## వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఒకరు, ఆటో బోల్తాపడి మరొకరు..

3లో▸

## మూడు గంటల వాగ్వాదం



- వండువలో జన్మభూమి గ్రామసభ బహిష్కరణ
- అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులను నిలదీసిన ఎమ్మెల్యే కళావతి

11లో▸

## చంద్రబాబు బుద్ధి మారలేదు

▶మొదటిపేజీ తరువాయి

నిలుస్తున్నారని విమర్శించారు. రైతుల రుణమాఫీ రూ.84 వేల కోట్లు కాగా వడ్డీతో కలిపి రూ.లక్ష కోట్లు దాటిందన్నారు. కేవలం రూ.25 వేల కోట్లు ఇచ్చి మొత్తం అయిపోయిందన్నట్లు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రత్యేక విభజన చట్టం ద్వారా హక్కుగా వచ్చిన ప్రత్యేక హోదాను పోలవరం ప్రాజెక్టులో కమీషన్ల కోసం తాకట్టుపెట్టిన చరిత్ర చంద్రబాబుదేనని ఆరోపించారు. పోలవరమే కాదు వంశధార నిర్వాసితులకూ తగిన న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడున్నరేళ్ల అవినీతి పాలనతో చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిని అధఃపాతాళానికి నెట్టేశారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రతిపక్ష నేత జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలూ ఆయన్ను కలిసి తమ సమస్యలు మొరపెట్టుకుంటున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను తీర్చడానికి అన్నివిధాలా ఆలోచించి ప్రకటించిన నవరత్నాల్లాంటి హామీలు అమలైతే ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. అందుకు జగన్ నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

### చంద్రబాబు పాలన అధ్వానం: కృష్ణదాస్

వైఎస్సార్‌సీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు పాలన అధ్వానంగా ఉందన్నారు. ఆయన అనుసరిస్తున్న విధానాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. చంద్రబాబు మాత్రం తాను నీతి, నిప్పు అని చెప్పుకుంటున్నారని, అది నేతిబీరకాయలో నెయ్యి మాదిరేనని వ్యాఖ్యానించారు. ఆయన అవినీతిపాలనకు కాలం దగ్గర పడిందని, ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

### హామీలకే పరిమితం:రెడ్డి శాంతి

పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాతపట్నం ఇన్‌చార్జ్ రెడ్డి శాంతి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో గత మూడున్నరేళ్ల కాలంలో జిల్లాకు తొమ్మిదిసార్లు వచ్చినా హామీలు, శంకుస్థాపనలకే పరిమితమయ్యారని చెప్పారు. జిల్లాలో నాలుగు లక్షలకు పైగా జనాభా వలసబాట పడుతుంటే వారి సంక్షేమానికి తీసుకున్న చర్యలు శూన్యమన్నారు. టీడీపీ నేతల మోసాలను ప్రజలు నిలదీయడానికి సిద్ధమయ్యారని చెప్పారు. స్నేహపూరిత వాతావరణంలో జరగాల్సిన 'జన్మభూమి–మాఊరు' గ్రామ సభలను ప్రభుత్వం పోలీసు పహారా మధ్య నిర్వహించడమే దీనికి నిదర్శనమని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మామిడి శ్రీకాంత్, శ్రీకాకుళం నగర గౌరవాధ్యక్షుడు అంధవరపు సూరిబాబు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి టి.కామేశ్వరి, నేతలు మూకళ్ల తాతబాబు, కోరాడ రమేష్, తంగుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నే'రెడీ'.. సర్కారుదే లేట్!

▶మొదటిపేజీ తరువాయి

అంచనాల మేరకు ఇరు రాష్ట్రాలు సమాన నిష్పత్తి (50:50)లో జలాల వినియోగానికి 1962 సంవత్సరంలో ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ప్రకారం మన వాటా జలాలు సద్వినియోగం చేసుకోవాలంటే వంశధారపై రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. వంశధార స్టేజి–1 కింద నేరడి బ్యారేజిని నిర్మించాల్సి ఉంది. కానీ రకరకాల రాజకీయ కారణాలతో అంతకంటే దిగువన గొట్టా వద్ద బ్యారేజీ నిర్మించారు. తర్వాత స్టేజీ–2లో భాగంగా నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తే ఒడిశా అభ్యంతరాలు వ్యక్తం చేసింది.

### నాటి అభ్యంతరాలు సజీవంగానే...

నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం జరిగితే తమ 1,326 ఎకరాల భూమి, పది గ్రామాలు ముంపునకు గురవుతాయని ఒడిశా తొలుత అభ్యంతరాలు తెరపైకి తెచ్చింది. ఆ ముంపు సమస్య లేకుండా ఒడిశా భూభాగం వైపు రాతి, కాంక్రీట్ గోడలు నిర్మించడానికి మన రాష్ట్రం అంగీకరించింది. కానీ ఒడిశా ప్రభుత్వం మాత్రం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. సుదీర్ఘ కాలం వాదనలు సాగిన తర్వాత సుప్రీంకోర్టు సూచనలతో వంశధార జలవివాదాల ట్రిబ్యునల్ ఏర్పాటైంది. ఏడేళ్ల పాటు క్షేత్ర పరిశీలన, ఇరు రాష్ట్రాల వాదనలు విన్న తర్వాత ట్రిబ్యునల్ 2017, సెప్టెంబర్ 13న తీర్పు వెలువరించింది. నేరడి బ్యారేజీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది నిర్మాణం పూర్తయ్యిన వెంటనే ప్రస్తుతం భామిని మండలంలో కాట్రగడ–బి వద్ద నిర్మించిన సైడ్‌వియర్‌ను మూసివేయాలని స్పష్టం చేసింది. గతంలో ఒప్పందం ప్రకారం నదీజలాలను సమానంగా వాడుకోవాలని చెప్పింది. ఒడిశాలో ముంపునకు గురయ్యే 106 ఎకరాలకు ఆంధ్రప్రదేశ్ పరిహారం చెల్లించాలని, అలాగే సరా, బడిగాం గ్రామాలకు రక్షణ గోడ నిర్మించాలని స్పష్టం చేసింది. ఈతీర్పుపై అభ్యంతరాలకు మూడు నెలల గడువు ఇచ్చింది. కానీ ఆఖరి నిమిషంలో ఒడిశా మళ్లీ పాత అభ్యంతరాలనే తిరగదోడింది.

### ప్రభుత్వం చొరవే కీలకం

నేరడి బ్యారేజీ నిర్మాణం జరిగితే నదిలో తొమ్మిది కిలోమీటర్ల ఎగువ వరకూ నీరు నిల్వ ఉంటుంది. దీనివల్ల తమ భూభాగం వరకూ ఇసుక మేటలు వేసే అవకాశం ఉందని, దీనివల్ల వరదల సమయంలో తమ భూభాగం ముంపునకు గురవుతుందని ఒడిశా వాదిస్తోంది.

దీనికి గొట్టా బ్యారేజీ నిర్మాణం వల్ల ఎగువన వేసిన ఇసుక మేటలను నిదర్శనంగా చూపిస్తోంది. ఈ మేటల వల్లే గతంలో గుణుపూర్ పరిసర ప్రాంతాల వరకూ వరద పోటెత్తిందని చెబుతోంది. ఇప్పటికే కాట్రగడ–బీ వద్ద సైడ్‌వియర్ నిర్మాణం వల్ల తమ భూభాగంలోని కండవ, కాశీనగర్, బూదర, బొత్తవ గ్రామాల వైపు ఇసుక మేటలు వేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఒకవేళ వాటన్నింటికీ తలొగ్గి బ్యారేజీ నిర్మాణానికి అంగీకరించినా నదీజలాల వినియోగం విషయంలో తమకు అన్యాయమే జరుగుతుందని వాదిస్తోంది.

ఏటా నదిలో 117 టీఎంసీల జలప్రవాహం ఉంటుందనే భరోసా లేదని, నీటిమట్టం తగ్గినప్పుడు ఆంధ్రప్రదేశ్ తమ వాటా కింద 57.5 టీఎంసీ నీటిని వాడేస్తే, తమ వాటా తగ్గిపోతుందని మరో వాదన లేవనెత్తుతోంది. ఈ జలాల వినియోగాన్ని పర్యవేక్షించే కమిటీలో సాంకేతిక, అధికారిక సభ్యుల నియామకంలో ఇరు రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం ఉండాలనే షరతునూ తెరపైకి తెచ్చింది. ఆయా అభ్యంతరాలపై సమాధానాలు ఇవ్వడానికి మన జలవనరులశాఖ ఇంజినీర్లు సన్నద్ధమవుతున్నారు.

### ఇవేవీ పెద్ద అడ్డంకులు కావు



వంశధార ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న ధర్మాన ప్రసాదరావు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు (ఫైల్)

వంశధార నదీజలాలు సద్వినియోగం చేసుకుంటే మండువేసవిలోనూ మన జిల్లాలో నీటి గలగలలు కనిపిస్తాయి. ఆయకట్టు 2.55 లక్షల ఎకరాల స్థిరీకరణకు, మరో 40 వేల ఎకరాల అదనపు ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు అందుతుంది. ఈ ఉద్దేశంతోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వంశధార స్టేజ్–2 ఫేజ్–2 పనులకు ప్రఖ్యాత ఇంజనీరు సీఆర్‌ఎం పట్నాయక్‌తో ప్రత్యామ్నాయ ప్రణాళికకు రూపకల్పన చేయించారు. ఒడిశా అభ్యంతరాలు ఎలావున్నా ప్రాజెక్టు పనులను పరుగులెత్తించారు. ఇప్పటి ప్రభుత్వం ఆ అభ్యంతరాలను సాకుగా చూపించి ప్రాజెక్టు పనులు ఆలస్యం చేయడం వల్ల జిల్లా ప్రజలకు అన్యాయమే జరుగుతుంది. మరోవైపు నిర్మాణ వ్యయం అంచనాలు పెంచేయడం వల్ల టీడీపీ నాయకులు జేబులు నిండినా ప్రజలపై మాత్రం భారం పడుతుంది. వాస్తవానికి ఒడిశా అభ్యంతరాలన్నీ పెద్దగా పరిగణనలోకి తీసుకొనేంత తీవ్రమైనవేమీ కావు. కేవలం రాజకీయ కారణాలే తప్ప సాంకేతిక, పర్యావరణపరమైన సమస్యలు కావు. ఒడిశాతో చర్చలకు సీఎం స్థాయిలో చొరవ చూపిస్తే ఆ అడ్డంకులన్నీ తొలగిపోతాయనడంలో సందేహం లేదు. ఆ చిత్తశుద్ధి ఈ ప్రభుత్వంలో కనిపించడం లేదు.

**– ధర్మాన ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి**

## రెండు కుటుంబాల మధ్య కొట్లాట

● చిలకపాలెంలో సంఘటన

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలో బుధవారం రాత్రి రెండు కుటుంబాల మధ్య కొట్లాట జరిగింది . పాతకక్షలు నేథ్యంలో గడ్డయ్య, రాజు కుటుంబాలు కొట్టాటకు దిగాయి. ఈ ఘటనలో గడ్డయ్య, ఆదిలక్ష్మితోపాటు పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులను శ్రీకాకుళంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఒకరు
- ఆటో బోల్తాపడి మరొకరు దుర్మరణం



చిన్నమ్మి మృతదేహం



మృతి చెందిన లారీ డ్రైవర్ మంజీస్‌కుమార్ సింగ్

**ఎచ్చెర్ల క్యాంపస్:** ఎచ్చెర్ల మండలం తమ్మినాయుడుపేట సమీపంలోని జాతీయ రహదారిలో నాగావళి నది వంతెనపై మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మంజీస్‌కుమార్ సింగ్ (31) మృతి చెందాడు. తన లారీలో జార్ఖండ్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు వెళ్తుండగా వంతెన వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సింగ్ తీవ్రంగా గాయపడి లారీ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్యాబిన్ నుంచి బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే సింగ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సింగ్ బంధువులకు సమాచారం ఇచ్చి శ్రీకాకుళం రిమ్స్‌లో బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు. నిర్లక్ష్య డ్రైవింగ్, ఆగి ఉన్న లారీని గమనించకపోవడం వల్ల మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఎచ్చెర్ల ఎస్సై వై.కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ఆటో అదుపు తప్పడంతో..**

**హిరమండలం:** మండలంలోని నవతల శ్రీముఖలింగం రహదారి తుంగతంపర గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్ఎన్‌పేట మండలం బొర్రంపేట గ్రామానికి చెందిన పల్లి చిన్నమ్మి(63) మృతి చెందింది. పాతపట్నం నుంచి హిరమండలం వైపు వస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తాపడటంతో ఆటోలో ఉన్న చిన్నమ్మితో పాటు మరో నలుగురికి గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను హిరమండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. వీరిలో చిన్నమ్మి పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నమ్మి మృతి చెందింది. మృతురాలు కుమారుడు లక్ష్మణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బూడిదే మిగిలింది

- బురిడి కంచరాంలో అగ్ని ప్రమాదం
- రెండు పూరిళ్లు దగ్ధం



కాలిపోతున్న పూరిళ్లు



బూడిదైన బంగారం, డబ్బును చూపుతున్న త్రినాథ, రాంబాయి

**పొందూరు:** మండలంలోని బురిడికంచరాం గ్రామంలో బుధవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో వండాన చెంచులయ్య, పెద్దపాటి త్రినాథ కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. త్రినాథ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో ఒక్కసారిగా మం టలు ఎగసిపడ్డాయి. ఏం జరిగిందో తెలుసుకునేలోపే భారీగా మంటలు చెలరేగడంతో ఇళ్లలోని సామాన్లు తీసేందుకు అవకాశం రాలేదు. ఈ ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు తెలిపారు. పౌరోహిత్యం చేసుకుంటున్న త్రినాథకు చెందిన మూడు తులాల బంగారం, 10 తులాల వెండి, ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన రూ.50 వేలు నగదు, గ్యాస్ సిలిండర్ తదితర వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. చెంచులయ్యకు చెందిన గ్రైండర్, టీవీ, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి.

## విద్యుదాఘాతంతో ఇద్దరికి తీవ్ర గాయాలు

**మందస:** మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బహడపల్లిలో ఇంటి పనులు చేస్తుండగా బుధవారం విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు మేస్త్రీలకు తీవ్ర గాయాలయాయి. డిమిరియా గ్రామానికి చెందిన సీర అశోక్, హరిపురానికి చెందిన గోకర్ల దుర్యోధనలు బహడపల్లిలో శ్లాబ్ నిర్మాణం కోసం సెంట్రింగ్ పనులు చేస్తున్నారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో 11 కె.వి. విద్యుత్ వైర్లు ఉన్నాయి. మేస్త్రీలు ఓ ఇనుపరాడ్‌ను పట్టుకుని పనులు చేస్తుండగా వైర్ తగిలి షాక్ కొట్టింది. వెంటనే క్షతగాత్రులను 108లో ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**భామిని:** మండలంలోని ఏబీ రోడ్డులో డిసెంబర్ 29న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కురుపాం మండలం నిమ్మమానుగూడకు చెందిన బిడ్డికి రాజు(34) కుమారుడు సురేష్ భామిని మండలం నల్లరాయిగూడ క్రిస్టియన్ హాస్టల్లో ఐదో తరగతి చదువుతున్నాడు. గత నెల 29న రాజు తన కుమారుడిని బైకుపై తీసుకుని వెళ్తుండగా కాట్రగడ–బి వద్ద ప్రమాదానికి గురయ్యాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజును అంబులెన్స్‌లో కొత్తూరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని బత్తిలి ఎస్ఐ ఎం.ముకుందరావు తెలిపారు. కేజీహెచ్‌లో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించామన్నారు. రాజుకు భార్య పులోమి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు మరణించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

## 6 నుంచి జాతీయ యువజన వారోత్సవాలు

**శ్రీకాకుళం:** స్వామి వివేకానంద 155వ జయంతి నేపథ్యంలో ఈ నెల 6 నుంచి 12 వరకు జాతీయ యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉత్సవ కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాలో వివిధ సంఘాలు పలు స్వచ్ఛంద సంస్థలతో కలసి యువజనోత్సవ కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్‌గా వరదా కొండబాబు, కో చైర్మన్‌గా మామిడి చంద్రమౌళీశ్వరరావు, సభ్యులుగా పూడి తిరుపతిరావు, కె.అమ్మన్నాయుడు, సురంగి మోహనరావు, నటుకుల మోహన్, బలివాడ మల్లేశ్వరరావు, ప్రొఫెసర్ దుప్పల విష్ణుమూర్తి, కె.వి.ఎన్.మూర్తి, జామి భీమశంకరరావు, నారాయణ, వెంకటరమణరావు, బాడాన దేవభూషణరావు, కె.అప్పారావు, జి.వి.సంయుక్త, టి. నీరజలు, సమన్వయకర్తగా ఎం.రామకృష్ణారావు వ్యవహరించనున్నారు.

## సరిహద్దులో ఏనుగుల అలజడి

**మెళియాపుట్టి:** ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో ఏనుగుల బెడద మళ్లీ మొదలైంది. రెండు వారాలుగా ఏనుగుల గుంపు మెళియాపుట్టి మండలం బాణాపురం ప్రాంతం నుంచి ఒడిశా మచ్చుమారి ప్రాంతానికి వెళ్లిపోవడంతో ఈ ప్రాంతం ప్రజలు, అటవీ సిబ్బం ది ఊపిరి పీల్చుకున్నారు. ఇంతలోనే బుధవారం సరిహద్దు కంచరానపేట(ఒడిశా) ప్రాంతంలో ఏనుగుల గుంపు చేరింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని సరిహద్దు వాసులు బిక్కుబిక్కుమంటున్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

**సీతంపేట:** సీతంపేట ఏజెన్సీలోని ఈతమానుగూడలో పది క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం (20 బస్తాలు) బుధవారం పట్టుకున్నామని విజిలెన్స్ సీఐ చంద్ర తెలిపారు. లబ్బకు చెందిన జామి సురేష్ అక్రమంగా తరలించడానికి ఒక ఇంటివద్ద బియ్యాన్ని నిల్వ చేయడంతో పట్టుకున్నామన్నారు. కొత్తూరు మండలం బాంద్రాగూడలో మరో 10 క్వింటాళ్ల బియ్యాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. బియ్యాన్ని సీజ్ చేసి రెవెన్యూకు అప్పగించామన్నారు.

# ప్రతిభాభారతి మనవడు మృతి

- బాత్‌రూమ్‌లో జారిపడి మృతిచెందిన గ్రీష్మాప్రసాద్ కుమారుడు



విఖ్యాత్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

**రాజాం:** టీడీపీ మాజీ ఎమ్మెల్సీ, రాజాం ఇన్‌చార్జి కావలి ప్రతిభాభారతి మనవడు గొలగాన విఖ్యాత్(5) బుధవారం మృతిచెందాడు. ప్రతిభా భారతి కుమార్తె, రాజాం సామాజిక ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గ్రీష్మాప్రసాద్ కుమారుడు విశాఖపట్నంలో ఉంటున్నారు. ఈమె కుమారుడు విఖ్యాత్ మంగళవారం రాత్రి బాత్‌రూమ్‌కు వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తూ జారిపడ్డాడు. వెంటనే బాలుడిని విశాఖలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతుండగానే రాత్రి 2 గంటల సమయంలో మృతిచెందాడు. విఖ్యాత్ తన తల్లి దగ్గరకంటే ప్రతిభాభారతి వద్దే ఎక్కువగా ఉండేవాడు. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు గ్రీష్మాప్రసాద్, రఘులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. మృతదేహాన్ని బుధవారం సంతకవిటి మండలంలోని ప్రతిభాభారతి స్వగ్రామం కావలి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాలకు చెందిన టీడీపీ నేతలు అధిక సంఖ్యలో కావలి చేరుకుని ప్రతిభాభారతితో పాటు ఆమె కుమార్తె గ్రీష్మాప్రసాద్‌ను పరామర్శించారు.

## ధాన్యం బస్తాలు బుగ్గిపాలు



కామేసును పరామర్శిస్తున్న డాక్టర్ సీదిరి అప్పలరాజు

**మందస:** మండలంలోని చీపి పంచాయతీ సవర రాజపురం గ్రామానికి చెందిన సవర కామేసుకు చెందిన ధాన్యం బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. గ్రామానికి పక్కనే ఉన్న కళ్లంలో 38 బస్తాలు గడ్డి కప్పి ఉంచగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగడంతో ధాన్యం బస్తాలు కాలిపోయాయి. కొన్ని బస్తాలు పక్కకు లాగినప్పటికీ అప్పటికే కాలిపోయాయని బాధితుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు కామేసు వాపోయారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితున్ని ఓదార్చారు. ఆయనతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి మెట్ట కుమారస్వామి, సీదిరి త్రినాథరావు, సాలీన లక్ష్మీనారాయణ, అగ్గున్న సూర్యారావు, రాపాక శేషగిరి, మట్ట ఆనందరావు తదితరులున్నారు. అంతకు ముందు పార్టీ నాయకులు యర్రగుంట్ల కృష్ణమోహన్, మడియా రామకృష్ణ, జుత్తు కృష్ణమూర్తి, గొలుసు చంద్రశేఖర్, దున్న రామారావు, పందిరి భైరాగి, దున్న హరికృష్ణ సవర కామేసును పరామర్శించారు.

## భవిష్యం



**మేషం:** పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

**వృషభం:** ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

**మిథునం:** మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

**సింహం:** పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

**కన్య:** కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

**తుల:** ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

**వృశ్చికం:** రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

**ధనుస్సు:** శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మకరం:** మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

**కుంభం:** గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

**మీనం:** కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

## సేవలు

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| సంస్కృతి | రైల్వే | ప్రజావసరాలు | మనకోసం | లైఫ్ స్టైల్ | షాపింగ్ | రవాణా |

### బ్యూటీ పార్లర్లు, ఎరోబిక్ సెంటర్లు ఫోన్ నంబర్లు

**శ్రీకాకుళం**

| | |
|---|---|
| సుధా బ్యూటీ క్లినిక్ | 9949026876 |
| వనిత బ్యూటీ క్లినిక్ | 9246658633 |
| స్వర్ణ బ్యూటీ క్లినిక్ | 8341022466 |
| కింజల్ బ్యూటీ క్లినిక్ | 9603434899 |
| సఖీ బ్యూటీ క్లినిక్ | 8500702528 |
| సృజన బ్యూటీ క్లినిక్ | 9295165579 |
| లతాస్ బ్యూటీ క్లినిక్ | 9848861888 |
| వర్ణాస్ బ్యూటీ క్లినిక్ | 8500363292 |
| వినీలా బ్యూటీ క్లినిక్ | 9059828222 |
| శ్వేతా బ్యూటీ క్లినిక్ | 8519872170 |
| వీఎల్‌సీసీ సెలూన్ | 221717 |

**జిమ్స్**

| | |
|---|---|
| ఫిట్‌నెస్ జోన్(ఏసీ) | 9866220334 |
| ఫిట్‌నెస్‌జోన్ నాన్ ఏసీ | 7382644425 |
| బ్లిస్(ఏసీ) కిమ్స్ ఎదురు | 9966301155 |
| ఆదిత్య | 8374747442 |

**రాజాం**

| | |
|---|---|
| సహజ బ్యూటీ పార్లర్: | 9966168377 |
| ప్రతిభా బ్యూటీ పార్లర్ | 9014693766 |
| చరిష్మా బ్యూటీ పార్లర్ | 9440954840 |
| ఆదిత్య బ్యూటీ పార్లర్ | 8897854303 |
| ఏంజెల్ బ్యూటీ పార్లర్ | 8500100144 |
| సాయిచరిష్మ బ్యూటీ పార్లర్ | 9652884659 |
| సాయిజ్యోత్స్న బ్యూటీ పార్లర్ | 9393372754 |
| పూర్ణ బ్యూటీ పార్లర్ | 8096299987 |
| రాజేశ్వరీ బ్యూటీ పార్లర్ | 8106690090 |

**నరసన్నపేట**

| | |
|---|---|
| పరిమళ బ్యూటీ పార్లర్ | 7569116969 |
| మూన్‌లైట్ బ్యూటీ పార్లర్ | 8688256868 |
| డ్రీమ్స్ బ్యూటీ పార్లర్ | 9573978189 |
| రోజ్ బ్యూటీ పార్లర్ | 7793915299 |

**టెక్కలి**

| | |
|---|---|
| నేచురల్ బ్యూటీ పార్లర్ | 9440955610 |
| హెర్బల్ బ్యూటీ పార్లర్ | 8790222214 |
| డిగ్నిటీ బ్యూటీ పార్లర్ | 9391738122 |
| ఎస్.ఎస్ బ్యూటీ పార్లర్ | 9493713793 |

**ఆమదాలవలస**

| | |
|---|---|
| సౌందర్య బ్యూటీపార్లర్ | 94411 22876 |

**ఎరోబిక్స్ (పలాస)**

| | |
|---|---|
| స్వాతి ఎరోబిక్స్ | 7799811279 |

### అంబులెన్స్‌ల ఫోన్ నంబర్లు

ప్రవేట్ అంబులెన్స్ డ్రైవర్లు ( శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఉండే)

| | |
|---|---|
| అప్పలరాజు | 9441569470 |
| మురళీ | 9989299094 |
| లక్ష్మణ | 9951266889 |
| చలపతి | 9704505181 |
| ఈకాంవెల్ అంబులెన్స్ | 08942–224142 |
| రెడ్‌క్రాస్ అంబులెన్స్, శ్రీకాకుళం | 08942–226555 |

## తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.


**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:**

ఉచిత గదులు – 10 ఖాళీగా ఉన్నాయి
రూ.50 గదులు – 25 ఖాళీగా ఉన్నాయి
రూ.100 గదులు – 55 ఖాళీగా ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీగా ఉన్నాయి

**సేవలు**

సహస్ర దీపాలంకరణ –240,
వసంతోత్సవం– 150 ఖాళీగా ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–200 ఖాళీగా ఉన్నాయి
**గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ**

## ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామికి గురువారం తెల్లవారు జామున 4 గంటలకు మేలుకొలుపు, సుప్రభాతసేవ. అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, స్వామికి నిత్యపూజలు
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాద పంపిణీ
- 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ
- 8:30 నుంచి 11 గంటల వరకు అర్జితసేవలు
- స్వామివారి క్షేత్ర పాలకులైన లక్ష్మీనరసింహ స్వామికి చందనపూజ
- మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్య అన్నదానం
- 12:30 నుంచి 1:30 గంటల వరకు మహానివేద సేవ, మహారాజభోగం
- 2 నుంచి 3:30 వరకు స్వామి వారి పవళింపు సేవ
- సాయంత్రం ఆరు గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.
- 8 గంటలకు పవళింపుసేవ

## శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి గురువారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం.
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం.
- 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

## సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన
- ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల)
- మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు
- మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం
- మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన
- రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

**గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

## శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో గురువారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం
- మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

## బులియన్

విశాఖపట్నం

| | |
|---|---|
| బంగారం(24సి. 10గ్రా.) | 30,220–00 |
| బంగారం(22సి. 10గ్రా.) | 28,100–00 |
| వెండి (కిలో) | 39,900–00 |

## కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

| | |
|---|---|
| విశాఖపట్నం | రూ. 390.00 |
| విజయనగరం | రూ. 394.00 |
| శ్రీకాకుళం | రూ. 394.00 |

## చికెన్

బ్రాయిలర్

| లైవ్ | డ్రెస్డ్ | స్కిన్‌లెస్ |
|---|---|---|
| ₹ 100 | ₹155 | ₹ 175 |

## శ్రీకాకుళం వాతావరణం

| గరిష్టం | కనిష్టం |
|---|---|
| 28.0 ° | 16.0 ° |

**నేడు:** తేలికపాటి గాలులు వీస్తాయి. ఉదయం ఉదయం అనుకూలంగా ఉంటుంది. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 28డి. కనిష్టం: 17డి.

**రేపు :** తేలికపాటి గాలులు వీయవచ్చు. ఉదయం చలిగా ఉండవచ్చు. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం 27డి. కనిష్టం: 15డి.

**శనివారం:** గాలులు వీయవచ్చు. ఉదయం చల్లగా, మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం : 18డి.

## బుల్లితెర

W

**సాక్షి SAKSHI TV**


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

| | |
|---|---|
| ఉ.06.30 | గుడ్ మార్నింగ్ |
| ఉ.07.30 | కేఎస్‌ఆర్ లైవ్ షో |
| ఉ.08.30 | న్యూస్ ఫీచర్ |
| ఉ.09.00 | రీజనల్ న్యూస్ |
| ఉ.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| ఉ.10.00 | మనసులో మాట |
| ఉ.11.30 | పొలిటికల్ కారిడార్ |
| మ.02.30 | డాక్టర్స్ టైమ్ |
| సా.04.30 | మార్గం |
| సా.05.00 | స్పీడ్ న్యూస్ |
| సా.05.30 | ఉర్దూ న్యూస్ |
| రా.07.30 | పొలిటికల్ కారిడార్ |
| రా.08.00 | ఫోర్త్ ఎస్టేట్ |
| రా.09.00 | న్యూస్ 360 |
| రా.09.30 | మ్యాగజీన్ స్టోరీ |
| రా.10.30 | స్క్రీన్‌ప్లే |
| రా.11.30 | న్యూస్ ఫీచర్ |

### టీవీలో ఈరోజు సినిమాలు



**జెమిని మూవీస్**
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్రి
రా.09.00 గగనం




**మూవీస్ నౌ**
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్




**హెచ్‌బీవో**
ఉ.07.56 ద కరాటే కిడ్–2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



**స్టార్ మూవీస్**
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



**మా మూవీస్**
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



**జీ సినిమా**
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

- అధికారులను నిలదీసిన మత్స్యకార డ్వాక్రా సంఘాల సభ్యులు
- జన్మభూమిలో ప్రశ్నించేవారిని అడ్డుకున్న టీడీపీ నాయకులు

# ఏదీ వడ్డీ మాఫీ?

గార:

'వడ్డీ రుణం తీసుకుంటే గతంలో వడ్డీ మాఫీ ఉండేది బాబూ.. ఇప్పుడు అప్పు, వడ్డీ రెండూ కడుతున్నాం, అధికారులను అడిగితే ఏమీ చెప్పడం లేదు. ఇప్పుడైనా చెప్పండి' అంటూ పలువురు మహిళలు బలరాంపురం జన్మభూమిలో మండల స్థాయి అధికారులను నిలదీశారు. మండలంలో రెండో రోజు జన్మ భూమి కార్యక్రమం బలరాంపురం మత్స్యకార పంచాయతీలో జరిగింది. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం శ్రీధర్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలని, ఇందుకు చంద్రబాబు చొరవ చాలా ప్రశంసనీయమని చెబుతున్న సందర్భంలో డ్వాక్రా మహిళలు కోనాడ పోలమ్మ, చిడిపల్లి తోటమ్మ, దుమ్మ లక్ష్మీ తదితరులు ఏపీఎం ప్రసంగాన్ని అడ్డు కుంటూ రెండేళ్లుగా డ్వాక్రా రుణాలపై వడ్డీ మాఫీ ఇవ్వడం లేదని, ఇప్పుడు ఈ కథలేంటీ బాబూ అని అడిగారు. ఇదే సమయంలో కోపం వచ్చిన టీడీపీ నాయకులు ఇలా అడగకూడదని వారిని అడ్డుకున్నారు. దీంతో కోపా నికి లోనైన మహిళలు చచ్చిపోయిన గత సీఎం మహిళలకు చాలా సాయం చేశారని, మీరేమో మోసం చేశారంటూ అన్నారు. బీచ్ వరకు రోడ్డు వేశామని స్థానిక టీడీపీ నాయకులు జన్మ భూమి సభలో గొప్పలు చెప్పడంతో వైఎస్సార్ సీపీ అభిమానులు ఆ ప్రసంగాన్ని అడ్డుకు న్నారు. దీంతో గలాటా జరిగింది. వాస్తవానికి బీచ్ రోడ్డు కోసం అప్పటి మంత్రి ధర్మాన ప్రసాదరావు నిధులు మంజూరు చేసి పనులు చేసిన విషయం అందరికీ తెలుసు. బూరవెల్లి, వమరవల్లి పంచాయతీల్లోనూ జన్మభూమి సమావేశాలు జరిగాయి.



బలరాంపురం జన్మభూమిలో వెలుగు ఏపీఎం ప్రసంగంలో వడ్డీ మాఫీ అందడం లేదని నిరసన తెలుపుతున్న డ్వాక్రా మహిళలు



రేషన్ కార్డు ఇస్తారన్న ఆశతో చంటిపిల్లతో హాజరైన ఓ కుటుంబం

**జనాల్లేని జన్మభూమి**

**శ్రీకాకుళం రూరల్:** జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జనం లేక బోసిపోతున్నాయి. బుధవారం మండలంలోని లంకాం, వాకలవలస, చాపురం, తండేంవలస గ్రామాల్లో నాలుగు చోట్ల ఈ కార్యక్రమం జరిగింది. రెండు గ్రామాలను ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది చూడగా మరోరెండు గ్రామాలను తహసీల్దార్ సిబ్బంది పర్యవేక్షించారు. అయితే కొన్ని చోట్ల సభలకు జనాలు కరువయ్యారు. చాపురం పంచాయతీ పరిధిలో జన్మభూమి ప్రత్యేకాధికారి విక్రమ్ పాటిల్ చేతులమీదుగా కొంతమందికి చంద్రన్న కానుకలను అందజేశారు.

**మూడు నెలలుగా ఎదురుచూస్తున్నాం**



నేను వృద్ధుడిని. మాది నిమ్మాడలోని హరిశ్చంద్రాపురం గ్రామం. నా పెన్షన్ ను మూడు నెలలుగా ఆపేశారు. ఇప్పటికే ఈ పెన్షన్ కోసం హరిశ్చంద్రాపురం నుంచి చాపురానికి మూడు నెలలుగా తిరుగుతున్నాం. మొన్న జన్మభూమి సభలో ఇస్తామన్నారు అది కుడా ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు.

– వంజరాపు దాలయ్య, చాపురం

**ఎప్పుడిస్తారో..?**



పెన్షన్ ఇస్తామంటూ జన్మభూమి సభకు పిలిపించారు. ఇక్కడకు వచ్చేసరికి పెన్షన్ కు దరఖాస్తు ఏదంటూ అడిగారు. ఇప్పటికే దఫదఫాలుగా పెన్షన్ కోసం మూడుసార్లు దరఖాస్తులు చేశా. ఎప్పుడు ఇస్తారో తెలీదు.

– మట్ట రెయ్యమ్మ, చాపురం వాసి

## ధర్మాన పరామర్శ



ధర్మాన పరామర్శిస్తున్న దృశ్యం

**శ్రీకాకుళం రూరల్:** మండలంలోని కిల్లిపాలెం పంచాయతీ అదే గ్రామంలో నివాసం ఉంటున్న రెడ్డి నర్సమ్మ అనే మహిళ అనారోగ్యంతో వారం రోజుల కిందట మృతి చెందింది. ఈమె కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. ధర్మానతో పాటు వైఎస్సార్ సీపీ నేతలు తంగి చంద్రశేఖరరావు, తంగి ఈశ్వరరావు, చల్లారవి, మూకళ్ల తాతబాబు, బాణ నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## పాఠశాల పైకప్పులూడినా పట్టించుకోరా?

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** నగరంలోని బలగలో ఎంసీఈ స్కూల్ భవనం పైకప్పులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇవి ఎప్పుడు విరిగి మీద పడతాయో తెలీక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

# 'మహిళల అభివృద్ధికి కృషి'



రూరల్: ప్రిన్సిపాల్ యశోదలక్ష్మి చేతులమీదుగా బహుమతులు అందుకుంటున్న టీచర్లు



సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**శ్రీకాకుళం అర్బన్:** భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని శర్వాణి విద్యాలయ సంస్థ అధినేత అంధవరపు సూరిబాబు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం, శర్వాణి విద్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమాన్ని శ్రీకాకుళంలోని అరసవల్లిలోగల శర్వాణి విద్యాలయలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడవారు గడపదాటకూడదనే రోజుల్లో ఆమె తన భర్త వద్దనే చదువుకుని ఉపాధ్యాయురాలిగా పాఠాలు బోధించడానికి ధైర్యంగా వెళ్లారని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రపతిరావు మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితం స్త్రీలకు స్ఫూర్తిదాయకమన్నారు. శర్వాణి విద్యాలయ కరస్పాండెంట్ అంధవరపు ఆంజనేయులు మాట్లాడుతూ అప్పటి రోజుల్లో ఒక మహిళగా సావిత్రిబాయి పూలే చదవడమే కాకుండా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తోటి మహిళలకు విద్యాబోధన చేయడం అభినందనీయమన్నారు. సంస్థ ప్రిన్సిపాల్ కె.రేఖ మాట్లాడుతూ సావిత్రిబాయి కృషి ఫలితంగానే నేడు ప్రతి స్త్రీ ఉన్నత విద్యను అభ్యసిస్తుందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలిగా తన విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులకు ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్ది ఉన్నతులుగా మలచిన కోరాడ లక్ష్మీరాజ్యంను సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు డీపీ దేవ్, మూల నారాయణరావు, ఎ.హరిబాబు, కంఠ వేణు, బోస్ మన్మధరావు, జామి చంద్రశేఖర్, కోరాడ రమేష్ పాల్గొన్నారు.

**పెదపాడులో..**

**శ్రీకాకుళం రూరల్:** పెదపాడులోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్ భవానీని విద్యార్థులు తమ ఫేవరెట్ టీచర్‌ను ఎన్నుకున్నారు. అలాగే సోషల్ టీచర్ కె.యశోద, ఐ.గౌతమిలు తర్వాతి స్థానాల్లో నిలిచారు. వీరికి ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వై.యశోదలక్ష్మి బహుమతులు అందించారు.

## ఉపాధి హామీ ప్రాజెక్టు అధికారిగా సత్యమూర్తి



ఏపీవో సత్యమూర్తి

**గార:** మండల ఉపాధి హామీ ప్రాజెక్టు అధికారి (ఏపీవో)గా జె. సత్యమూర్తి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సత్యమూర్తి ఇప్పటివరకు నరసన్నపేట ఏపీఓగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సత్యమూర్తికి పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్రసహాయకులు అభినందించారు.

## పండుటాకుల ఎదురు చూపులు



పింఛన్ డబ్బులు కోసం ఎదురుచూస్తున్న పండుటాకులు

**గార:** ప్రతి నెలా అందే పింఛన్ డబ్బుల కోసం దాదాపు నెల రోజులుగా వారు ఎదురు చూస్తున్నారు. నిజామాబాద్ పంచాయతీ కార్యాలయం వద్ద గత మూడు రోజులుగా 8 గంటల చొప్పున రోజూ కూర్చుంటున్నామని, పంచాయతీ కార్యదర్శి ట్యాబ్ పట్టుకొని వచ్చి పరిశీలిస్తే ఆ మిషన్ పనిచేయడం లేదంటూ వెళ్లిపోతున్నారని ఆ పండుటాకులు చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి పింఛన్ డబ్బులు ఇవ్వాలని వారంతా కోరుతున్నారు.

# మెలకువలతో మెరుగైన ఫలితాలు

- చలికాలంలో చీడపీడలకు చెక్
- ఉద్యానవన శాఖాధికారిణి జ్యోత్స్న

పాడి పంట

**పాలకొండ రూరల్:** ప్రస్తుత రబీసీజన్‌లో కూరగాయలు పండిస్తున్న రైతులు చీడపీడల నివారణపై అవగాహన కలిగి ఉండి, మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవన శాఖాధికారిణి జ్యోత్స్న సూచించారు. వాతావరణ ప్రతికూలత, చలి తీవ్రత, ఇతర పరిస్థితుల కారణంగా కూరగాయల తోటలకు క్రిములు, కీటకాలతో పాటు వివిధ రకాల చీడపీడలు సోకే అవకాశం ఉందని, సకాలంలో వాటిని గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు.

**బెండ:** బెండ సాగులో పచ్చదోమ, కాయతొలుచు పురుగుల నివారణకు కార్బరిల్‌పొడి మూడు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

**చిక్కుడు:** చిక్కుడుపై మరూక మచ్చల పురుగులు వచ్చి చేరుతాయి. దీని వల్ల కాయ సన్నబడి మచ్చలు కట్టి పాడవుతుంది. దీని నివారణకు డైక్లోర్‌వాస్ ఒక మిల్లీలీటరు, క్లోరిఫైర్‌పాస్ 2.5 మిల్లీ లీటరు నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.

**బీర:** ఈ పంటపై పెంకుపురుగు ఎక్కువగా నష్టం కలిగిస్తుంది. దీనిని అరికట్టేందుకు మొక్కలపై బూడిద చల్లడంతో పాటు కార్బిల్‌పొడి మూడు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.



కూరగాయ పంట

**వంగపంట:** కాయ, కొమ్మతొలుచు పురుగులు, బీటిల్స్ ఆశిస్తాయి. వీటి కారణంగా కాయ కుళ్లడం, రంగు మారడం, పుప్పులు ఏర్పడడం అధికంగా జరుగుతాయి. దీనిని నివారించేందుకు కార్బిల్ పొడిని మూడు గ్రామలు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

**తోటకూర:** ఆకు కూరల మొక్కలపై గొంగళిపురుగులు ఎక్కువగా చేరి ఆకును తినడంతో పాటు మొక్క చనిపోవడానికి కారణమవుతాయి. వీటిని నివారించేందుకు మలాథియాన్ రెండు మిల్లీ లీటర్లు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈ ద్రావణాన్ని చల్లిన 10 రోజుల వరకు ఆకులను తీయకూడదు.

**మిరప పంట:** పైరు పూత దశలో, కాయ కుళ్లు, కొమ్మ ఎండు తెగుళ్లు ఎక్కువగా మిరప పంటను ఆశిస్తాయి. వీటి నివారణకు మూడు గ్రాములు లేదా ఒక మిల్లీ ప్రొపికొనజోల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. మబ్బులతో కూడిన వాతావరణం కారణంగా బాక్టీరియా మొక్కలపై చోటుచేసుకుని ఆకుమచ్చ తెగులు ఎక్కువగా కనిపిస్తుంది. దీని నివారణకు రెండు గ్రాములు పోషామైసిన్ లేదా ప్లాంటోమైసిన్, 30 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ 10 లీటర్ల నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. చలి ఎక్కువగా ఉన్న సమయంలో బూడిదరంగు తెగులు అధికమవుతుంది. దీని నివారణకు గంధకాన్ని లీటరు నీటిలో కలిపి ఏడు రోజులకు ఒకసారి పిచికారీ చేస్తే సమస్య తగ్గుతుంది.

# పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులు

- విశాఖ డెయిరీ జిల్లా బోర్డ్రాఫ్ డైరెక్టర్ ఆరంగి రమణబాబు

**రేగిడి:** జిల్లాలో విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న 56,452 మంది పాడి రైతులకు రూ.8.10 కోట్ల మేర కంపెనీ లాభాల నుంచి ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేస్తున్నామని విశాఖ డెయిరీ జిల్లా బోర్డ్రాఫ్ డైరెక్టర్ ఆరంగి రమణబాబు, జిల్లా డిప్యూటీ మేనేజర్ ఎ.వీర్రాజు తెలిపారు. మండల పరిధిలోని కోడిశ గ్రామంలో పాడి రైతులకు ప్రోత్సాహక నగదు బహుమతులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జిల్లాలో 2016 ఏప్రిల్ నుంచి 2017 మార్చి వరకు లీటరు ఒక్కింటికీ రూ.2లు ప్రోత్సాహక నగదును పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. చనిపోయిన ఆవులకు పాడి పశువుల సంక్షేమ పథకం కింద రూ. 3.10 లక్షలు పంపిణీ చేశామని తెలిపారు. కోడిశలోని 109 మంది రైతులకు రూ. 1, 06,806లు ప్రోత్సాహక నగదును అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం యూనిట్ ఫీల్డ్ ఆపరేషన్ అధికారి దాడి నర్సింగరావు, సీనియర్ సూపర్‌వైజర్ బి.అచ్చెన్నాయుడు, కొత్తూరు సూపర్‌వైజర్ మూర్తి, ఎస్.తవిటినాయుడు, గ్రూపు లీడరు నెల్లి చంద్రశేఖరరావు, విశాఖడెయిరీ పాలసంఘాల అధ్యక్షులు, పాడిరైతులు పాల్గొన్నారు.



కోడిశలో మహిళా రైతుకు ప్రోత్సాహక నగదును అందజేస్తున్న జిల్లా డైరెక్టర్

# బీఆర్‌ఏయూకి రండి

- గవర్నర్ నరసింహన్‌కు వీసీ రామ్‌జీ విజ్ఞప్తి

**ఎచ్చెర్ల క్యాంపస్:** డాక్టర్ బీఆర్‌ఏయూ వర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరుచేయాలని ఉమ్మడి రాష్ట్ర గవర్నర్, వర్సిటీల చాన్సలర్ ఈఎస్‌ఎల్ నరసింహన్‌ను కోరినట్లు వీసీ కూన రామ్‌జీ తెలిపారు. వర్సిటీలో ఆయన బుధవా రం మాట్లాడుతూ ఇటీవల గవర్నర్‌ను కలిశామని తెలిపారు. వర్సిటీని సందర్శించాలని విజ్ఞప్తి చేశామని వివరించారు. అలాగే వర్సిటీ ప్రగతికి గవర్నర్ పలు సూచనలు చేశారని పేర్కొన్నారు.



గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్‌తో వీసీ రామ్‌జీ

# సంస్కారభారతి విద్యార్థికి రూ.50 వేల ఆర్థిక సాయం

**సోంపేట:** సంస్కారభారతి విద్యాసంస్థల్లో చదువుతున్న బారువ గ్రామానికి చెందిన పందిరి సుమన్‌కు కళాశాల కరస్పాండెంట్, చైర్మన్‌లు ఎన్.దాసు, వై.దేవరాజులు సహకారంతో సహచర విద్యార్థులు రూ.50,300 ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. సుమన్ ఇటీవల రహదారి ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కావడంతో కళాశాల యాజమాన్య సిబ్బంది, విద్యార్థులు విరాళాలు సేకరించి కుటుంబ సభ్యులకు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు, బారువ సర్పంచ్ యర్ర తారకేశ్వరరావు, డైరెక్టర్ బి.శ్రీనుబాబు, ప్రిన్సిపాల్స్ శ్రీరామమూర్తి, కవిబాబు, భవానీ పండా, ఏఓ వి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కళాశాల యాజమాన్య సిబ్బంది

## జిల్లాలో 2వేల విత్తన పొట్టేళ్లు పంపిణీ

**పోలాకి:** జిల్లాలో 50శాతం రాయితీపై 2 వేల విత్తన పొట్టేళ్లు పంపిణీ చేశామని ఐఎస్‌డీపీ (జిల్లా సమగ్ర గొర్రెల అభివృద్ధి సంస్థ) అసిస్టెంట్ డైరెక్టర్ జి.నారాయణరావు తెలిపారు. బుధవారం చల్లబంద, ఈదులవలస గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశువైద్య శిబిరాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. జిల్లాలో 5,75,000 గొర్రెలు, 2,12,000 వరకు మేకలు ఉన్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు మందలో విత్తన పొట్టేళ్లు మార్పిడి చేపట్టడం వల్ల అనువంశిక వ్యాధులు దరిచేరవని, వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని వివరించారు. 124 గొర్రెల పెంపకదార్ల సంఘాల ద్వారా వివిధ రాయితీ రుణాలు అందజేశామన్నారు. ఆయనతోపాటు సీనియర్ పశువైద్యులు ఆర్.ఆనందరావు, హేమలత ఉన్నారు.

## 7న 5కె రన్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

**రాజాం రూరల్:** రాష్ట్రయువజన సర్వీసుల శాఖ, జిల్లా క్రీడాభివృద్ధి సంయుక్తంగా ఈ నెల 7న 5కె రన్ జరుగుతుందని, దీనిని విజయవంతం చేయాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కంచరాం తృప్తి రిసార్ట్‌లో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండల కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. ఉదయం 8గంటలకు జీఎంఆర్ ఐటీ నుంచి తృప్తి రిసార్ట్స్ వరకు ఈ రన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెట్‌శ్రీ సీఈఓ బీవీ ప్రసాదరావు, మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ, తహశీల్దార్ వై.శ్రీనివాసరావు, కమిషనర్ జి.సురేష్‌కుమార్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పెంకి చైతన్యకుమార్, పీడీలు బీహెచ్ అరుణ్‌కుమార్, అజయ్‌కుమార్, తృప్తి రిసార్ట్ అధినేత పీవీజీకే రాజు (మురళీమాస్టార్), తదితరులు పాల్గొన్నారు.

# పనితీరు మారకపోతే కఠిన చర్యలు

- కలెక్టర్ ధనంజయరెడ్డి
- మార్చి నెలాఖరులోగా మరుగుదొడ్ల లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశం



రైతురథం పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి, మంత్రి కళావెంకటరావు

**జి.సిగడాం :** జిల్లాలో రెండు లక్షల 63 వేల మరుగుదొడ్లను నిర్మించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, లక్ష్య సాధనలో అధికారులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ధనంజయరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జి.సిగడాం మండలం టంకాల దిగ్గువలసలో నిర్వహించిన జన్మభూమి-మఊరు గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణంలో జి.సిగడాం మండలం వెనుకంజలో ఉందని, మండల, గ్రామస్థాయి అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని చెప్పారు. మరుగుదొడ్ల ఆవశ్యకతలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 40 వేల మరుగుదొడ్లు నిర్మించామని, మరో 90 వేల మరుగుదొడ్ల పనులు ప్రారంభం కావాల్సి ఉందని చెప్పారు.

**ఇదేం జన్మభూమి..**

టంకాలదిగ్గువలసలో జన్మభూమి గ్రామసభ వెలవెలబోవడంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎందుకు రాలేదని అధికారులను ప్రశ్నించారు. మంత్రి వస్తున్నా మీలో చలనం లేదా అంటూ మండిపడ్డారు. బిల్లులు అందడం లేదని, పనులు చేయడంలేదని వివరించడమే తప్ప జన్మభూమి గ్రామసభలు విజయంతం చేయాలనే ఉద్దేశం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంల మంత్రి కిమిడి కళావెంటరావు, జన్మభూమి కమిటీ జిల్లా పర్యవేక్షకుడు బాలకృష్ణ, జిల్లావైద్యశాఖాధికారి సనపల తిరుపతిరావు, విద్యుత్ శాఖ డీఈఈ చలపతిరావు, మండల నోడల్ అధికారి కె.వి.ఆదిత్యలక్ష్మి, తహసీల్దార్ టి.నరసయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు టంకాల లక్ష్మి, ఎంపీపీ డొంక సూరీడమ్మ భూపతి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# నిర్వాసితులను ముంచేసిన పాలకులు

- రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ



నిర్వాసితులతో మాట్లాడుతున్న రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ

**ఎల్.ఎన్.పేట:** వంశధార నిర్వాసితులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని, నిర్వాసితులకు కనీస సదుపాయాలు కల్పించకుండా పాత గ్రామాల నుంచి వెళ్లగొట్టడం దారుణమని రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ అన్నారు. మండలంలోని శ్యామలాపురం, మల్లికార్జునపురం గ్రామాల వద్ద పాకల్లో నివాసం ఏర్పాటు చేసుకున్న పునరావాస కాలనీల్లో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి సర్వం కోల్పోయిన నిర్వాసితులకు పాలకులు, జిల్లా అధికారులు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. ఎముకలు కొరికే చలిలో చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, బాలింతలు ఎలా ఉండగలరని నిలదీశారు. పాలకులు, అధికారులు కనీసం ఒక్క రాత్రయినా పాకల్లో జీవించగలరా? అందుకు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. నిర్వాసితులకు 2013 ఆర్ఆర్ చట్టం వర్తింప చేయాలని ఆమె డిమాండ్ చేశారు. డిసెంబర్ నెలాఖరు వరకు పాత గ్రామాల్లో నివాసం ఉంటే నిర్వాసితులకు ఎన్నో సదుపాయాలు, రాయితీలు, ప్యాకేజీలు కల్పించాల్సి ఉంటుందన్న ఉద్దేశంతోనే అక్రమ కేసులు బనాయించి బలవంతంగా ఇళ్లను కూల్చేశారని దుయ్యబట్టారు. నిర్వాసితుల తరఫున ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. ఆమెతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శంకరరావు, బి.శ్రీనివాసరావు ఉన్నారు.

## 110 మత్స్యకార గ్రామాల్లో పాఠశాలల బంద్ ప్రశాంతం

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ 24 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా టీడీపీ ప్రభుత్వ పెద్దలు పట్టించుకోకపోవడం దారుణమని మత్స్యకార ఎస్టీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు దూడ సుధాకర్, మోస ఫల్గుణరావు, మూగి రామారావు, మైలపల్లి నర్సింగరావు, మైలపల్లి సూర్యనారాయణ అన్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా తమ సమస్యలు ఆయనకు తెలిపేందుకే పాఠశాలల బంద్ పాటించామన్నారు. జిల్లాలో 110 గ్రామాల్లోని 63 పాఠశాలల్లో మత్స్యకారులంతా స్వచ్ఛందంగా నిరసన తెలియజేశారని చెప్పారు. మత్స్యకార గ్రామాల్లో యువత ఇంటర్, డిగ్రీ, పీజీలు చదివినా కనీసం ఉద్యోగాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో మొదలైన రిలే నిరాహార దీక్ష రాష్ట్రవ్యాప్తంగా పాకిందన్నారు. రెండు రోజులుగా విశాఖపట్నంలో దీక్షలు ప్రారంభమయ్యాయని, రెండు మూడు రోజుల్లో కాకినాడ, విజయనగరం, ఒంగోలులో రిలే నిరసన దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మత్స్యకార ఓట్లతో అధికారంలోకి వచ్చిన టీడీపీ మత్స్యకారులకు ఇచ్చిన హామీలను విస్మరించడం శోచనీయమన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలోకి చేర్చకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థుల ఆందోళన



సోంపేట- కవిటి ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న విద్యార్థులు

**సోంపేట:** సోంపేట-కవిటి ప్రధాన రహదారి పక్కన చెత్త వేసి నిప్పు పెడుతుండడంతో సమీపంలోని సంస్కార భారతి విద్యా సంస్థల విద్యార్థులు బుధవారం ఆందోళనకు దిగారు. రహదారిపై బైఠాయించారు. పంచాయతీ ఈఓ జ్యోతీశ్వర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులకు సర్దిచెప్పడానికి ప్రయత్నించారు. కళాశాలకు వంద మీటర్ల దూరంలో చెత్త వేయడం ఏమిటని ప్రశ్నించారు. చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించి, సమస్య పరిష్కరిస్తామని ఈఓ హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

## చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

## డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు. – సాక్షి, చిత్తూరు

## ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

## 'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు. – చిత్తూరు అర్బన్

## మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra



వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ




# రైతు బతుకుల్

# పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి
గుర్రంపై
యువత
స్వాగతం



భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



# ల్లో...

# ంగిస్తా!


మెరిసిన
సంతోషం

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం :
చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

గండబోయనపల్లె శివారులో
పాదయాత్రగా వస్తున్న
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

# పాత పాటే పాడతారో..

# కొత్త పల్లవి అందుకుంటారో..

- నేడు జిల్లాకు సీఎం చంద్రబాబు
- 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమానికి హాజరు
- పర్యటనపై ఆశలు పెట్టుకున్న జిల్లా వాసులు


రాజాంలో ఇప్పట్టికీ విస్తరణ కాని ప్రధాన రహదారి

**జిల్లాకు పలుమార్లు సీఎం చంద్రబాబు వస్తున్నారు. ఘనమైన హామీలు గుప్పిస్తున్నారు. వాటిని అంతే త్వరగా అప్పటికప్పుడే మరిచిపోతున్నారు. జిల్లాలో అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నా.. వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇచ్చిన వాగ్దానాలు ఏవీ నెరవేరకముందే మరోసారి సీఎం జిల్లాలో పర్యటించబోతున్నారు. 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు. ఈ దఫా కార్యక్రమంలో పాత హామీలపై ఏం చెబుతారని జిల్లా వాసులు ఎదురుచూస్తున్నారు.**

**రాజాం:** సీఎం చంద్రబాబు సరిగ్గా ఏడాది క్రితం రాజాం పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా.. రాజాంలో స్మార్ట్ సిటీ నిర్మాణంతో పాటు రాజాం ప్రధాన రహదారి విస్తరణ, పార్కులు ఏర్పాటు వంటి హామీలను గుప్పించారు. ఈ సమయంలోనే అక్కడే ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రంధి మల్లికార్జునరావు తనకు ఉన్న 36 ఎకరాల భూమిని స్మార్ట్ సిటీకి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇంత వరకూ ఆ స్థలం వివరాలు, అక్కడ స్మార్ట్‌సిటీకి అవసరమైన ఏర్పాట్లు జరుగలేదు. రాజాంలో నాలుగు చెరువులు ఉండగా ఒక్కదానిని కూడా పార్కుగా తీర్చిదిద్దలేదు. ఎర్రకోనేరుకు రూ.1.10 కోట్లు నిధులు వుడా నుంచి మంజూరైనట్లు నగర పంచాయతీ అధికారులు తెలపడమే తప్ప కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడిప్పుడే రోడ్డు విస్తరణకు సంబంధించి అంబేడ్కర్ జంక్షన్ నుంచి బొబ్బిలి జంక్షన్ వరకూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారుల భవంతులు తొలగించారు. వీటికి నష్టపరిహారం నిమిత్తం ఇచ్చిన చెక్‌లు చెల్లలేదు. రాజాం నియోజకవర్గంలో ప్రధానంగా నారాయణపురం ఆనకట్ట ఆధునీకీకరణ, మడ్డువలస ప్రాజెక్ట్ కుడి కాలువ విస్తరణ ఇంతవరకూ జరుగలేదు. వీటికి తోడు రాజాంలో మూతపడిన ఫ్యాక్టరీలు తెరిచే పరిష్కారం కనిపించలేదు .

### ఉత్తుత్తి హామీలే..



టీడీపీ నాయకులవి ఉత్తుత్తి హామీలే. వీటిని ప్రజలు నమ్మరు. రాజాం వచ్చి 'జన్మభూమి–మా ఊరు'లో ఇచ్చిన హామీలు ఏవీ పూర్తిగా నెరవేరలేదు. అప్పట్లో బారీగా నిధులు వెచ్చించి ప్రజాధనాన్ని వృధా చేశారు. వాటిని ప్రజలకు వినియోగిస్తే ఎంతో మంది అర్హులుకు కొత్త పింఛన్లు వచ్చేవి.

– కంబాల జోగులు, రాజాం ఎమ్మెల్యే

## అవకాశాల గనిపై నిర్లక్ష్యం


బీల ప్రాంతం

**సోంపేట:** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వ్యవసాయ, పర్యాటకం, రవాణా పరంగా ఉన్న అవకాశాలను అభివృద్ధి చేయడానికి పాలకులు ముందుకు రాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత గల్ఫ్ దేశాలకు వెళ్లి పాట్లు పడుతున్నారు. ఇక ప్రజలపై కిడ్నీ మహమ్మారి పంజా విసురుతోంది. నియోజకవర్గానికి తొలిసారి సీఎం వస్తుండటంతో అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే థర్మల్ అనుమతులు జీవో రద్దు చేసి, బీలను సురక్షిత ప్రాంతంగా గుర్తిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. థర్మల్ అనుమతులు రద్దుచేసి, బహుళ ఉత్పత్తుల పరిశ్రమల నిర్మాణానికి 329 జి.వో విడుదల చేసి, బీల ప్రాంతాన్ని మళ్లీ ఎన్‌సిసి కంపెనీకి అప్పగించారు. దీంతో ఈ ప్రాంత ప్రజల్లో అలజడి నెలకొంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు కొబ్బరి నారును ఉత్పత్తి చేసిన ఘనత బారువ నారుమడిది. పాలకుల నిర్లక్ష్యంతో నేడు ఇది ఉనికి కోల్పోయింది. ఉద్దానం ప్రాంత రైతులు కొబ్బరి నారు కోసం ఇతర జిల్లాలపై ఆధారపడాల్సిన దుస్థితి. గొల్లవూరు పంచాయతీ మూలపొలం వద్ద నిర్మించ తలపెట్టిన రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రం భూసేకరణకే పరిమితం అయ్యింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన సాగరమాల ప్రాజెక్టుల్లో బారువ పేరు ఉండడంతో స్థానికులు ఆనంద పడ్డారు. ఇది ఎంతో కాలం నిలవలేదు. దీనిని తొలగించడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాగరమాలలో భాగంగా జెట్టీలు నిర్మించి, మిని ఓడరేవుగా అభివృద్ధి చేస్తే నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలే దక్కేవి. గ్రామీణ ప్రాంతాల్లో వారికి మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ పథకం హడావిడి మిగిల్చింది. 2016లో సోంపేట మండాలన్ని ఈ పథకంలో ఎంపిక చేసినా.. అధికారులు నివేదికలు తయారు చేయడం మినహా, గ్రామాల్లో అభివృద్ధి మాత్రం జరగలేదు.

## మొండి బకాయిల వసూలుకు ప్రత్యేక డ్రైవ్

- డివిజనల్ విద్యుత్ శాఖ డీఈఈ చలపతిరావు


మాట్లాడుతున్న డీఈఈ

**జి.సిగడాం:** శ్రీకాకుళం డివిజన్‌లో సుమారు రూ. 3 కోట్ల వరకు విద్యుత్ మొండి బకాయిలు వసూలు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ డీఈఈ కె.చలపతిరావు తెలిపారు. టిడివలసలో ఆయన బుధవారం మాట్లాడుతూ.. శ్రీకాకుళం డివిజన్‌లో వివిధ రంగాల్లో రూ.3 కోట్ల వరకు మొండి బకాయిలు ఉన్నాయని తెలిపారు. తమ పరిధిలో 8,200 వ్యవసాయ పెంపు సెట్లు ఉన్నాయన్నారు. విద్యుత్ ఆదా చేసుకోవడానికి నూతన మోటార్లులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాజాం విద్యుత్ శాఖ ఏడీఏ బి.వి. రమణ మాట్లాడుతూ రాజాం సబ్‌డివిజన్‌లో ఐదు మండలల్లో 1,13,328 విద్యుత్ సర్వీసులు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ప్రతినెల సుమారు రూ.4 కోట్లకుపైగా బిల్లులు వసూలు చేస్తున్నామన్నారు. మొండి బకాయిలదారుల నుంచి వీటిని రెండు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి.సిగడాం, పొందూరు ఎఈఈలు ఒ.జె.సి.ఎ.కుమార్, వి.వీర్రాజు పాల్గొన్నారు.

## జన సమీకరణకు 250 బస్సులు

**శ్రీకాకుళం అర్బన్:** జిల్లాలోని ఇచ్ఛాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం జరగనున్న 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్న నేపథ్యంలో..ఈ కార్యక్రమానికి ప్రజలను తరలించేందుకు ఆర్టీసీకి చెందిన 250 బస్సులను వినియోగించనున్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలను రప్పించేందుకు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఆర్టీసీ బస్సులను కూడా ఇందుకోసం వినియోగించనున్నారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం ఒకటవ డిపో నుంచి 35, రెండవ డిపో నుంచి 30, టెక్కలి డిపో నుంచి 23, పాలకొండ డిపో నుండి 22, పలాస డిపో నుంచి 40 బస్సులను ఏర్పాటుచేశారు. మొత్తంగా శ్రీకాకుళం జిల్లా నుంచి 150 బస్సులను, మిగిలిన 100 బస్సులు విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలకు చెందిన ఆర్టీసీ డిపోల నుంచి రానున్నాయి.

# సీఎం పర్యటన.. తప్పని యాతన

- దుకాణాలు తొలగిస్తున్న అధికారులు, నాయకులు

**ఇచ్ఛాపురం:** పట్టణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పర్యటిస్తున్న నేపథ్యంలో.. అధికారులు, నాయకులు నిర్వహిస్తున్న ఏర్పాట్లుతో స్థానికంగా కొంత మంది జీవనోపాధికి అంతరాయం ఏర్పడింది. మున్సిపాలిటీ పరిధిలోని స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం లైన్‌లో కొంతమంది చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. సీఎం భద్రతా దృష్ట్యా వీటిని తొలగించాలని అధికారులు బుధవారం ఆదేశించారు. దీంతో చేసేదేమిలేక వాటిని తొలగించారు. బహిరంగ సభ స్థలం మైదానం సమీపంలో కార్పెంటర్ సింహాద్రి ప్రకాశరావు చిన్న షెడ్ ఏర్పాటు చేసుకున్నారు. మైదానంలోనికి సీఎం బస్ వెళ్లేందుకు దీనిని తొలిగించాలని ఉన్నతాధికారులు, నాయకులు ఆదేశించారు. లేనిపక్షంలో జేసీబీతో తొలగిస్తామని హెచ్చరించారు. ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని, ఆ దుకాణం మీదే ఆధారపడి జీవస్తున్నామని, దీనిని తొలగించవద్దని యజమాని భార్య పద్మావతి స్థానిక ఎమ్మెల్యేను కోరారు. రెండు రోజుల్లో షెడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.


దుకాణం తొలగించొద్దని ఎమ్మెల్యేను వేడుకుంటున్న పద్మావతి

# మత్స్యకారుల శిబిరానికి సీఎం రావాలి

- హామీ అమలు చేస్తున్నట్లు ప్రకటించాలి
- వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు


మత్స్యకారుల దీక్షలో మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం పాతబస్టాండ్:** తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో టీడీపీ నేతలు పాల్గొని మొసలి కన్నీరు పెడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. నాలుగేళ్లుగా ఈ నేతలు మత్స్యకారులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద మత్స్యకారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిభిరాన్ని ఆయన బుధవారం సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు గురువారం జిల్లాకు వస్తున్నారని, ఆయన ఈ శిబిరాన్ని సందర్శించి, మత్స్యకారులను ఎస్టీలో చేర్పిస్తామన్న హామీని తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను సీఎం దృష్టికి టీడీపీ నాయకులు ఎందుకు తీసుకువెళ్లి.. పరిష్కరించలేదని నిలదీశారు. ఈ సమస్యలపై టీడీపీ పాలకులకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే తీర్మానం చేయాలన్నారు. ఆయనతో పాటుగా వైఎస్సార్ సీపీ నాయకులు చల్ల రవికుమార్, మూకళ్ల తాతబాబు, తదితరులు ఉన్నారు. బుధవారం రిలే నిరాహారదీక్షలో మాజీ సీమెన్‌లు గంగాడ రామారావు, కొనాడ కూర్మారావు, చింతపల్లి సత్యం, మైలపల్లి లక్ష్మణరావులు, మత్స్యకార సంఘం నాయకులు దూడ సుధాకర్, చింతపల్లి సూర్యనారాయణ, మోసా ఫల్గుణరాజు, మైలపల్లి పోలీసు, లక్ష్మడు, నర్సింహమూర్తి, కొడ లక్ష్మణరావు, గనగళ్ల మూర్తి, ఉన్నారు.

### ఎండీఎం ప్రైవేటీకరణ అన్యాయం

గత 15 ఏళ్లుగా విద్యార్థులకు భోజనం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటకీకరించడం ప్రభుత్వ దుశ్చర్య అని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రిజనల్ కో–ఆర్టినేటర్ ధర్మాన ప్రసాదరావు అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రైవేటీకరణ పేరుతో టీడీపీ నాయకల అనుయాయులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీని వలన పేద విద్యార్థులకు, కొన్నేళ్లుగా దీనినే నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎండీఎం పథకం కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు కె.నాగమణి, ప్రధాన కార్యదర్శి ఎ.మహాలక్ష్మి, ఎన్.గీతబాల, బి.ధనలక్ష్మి, బి.ఉత్తర, చంద్రకళ, ఎల్లమ్మ, తదితరులు ఉన్నారు.

# మూడు గంటల వాగ్వాదం



వండువ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని జన్మభూమి కమిటీ సభ్యుడు ఖండాపును నిలదీస్తున్న ఎమ్మెల్యే కళావతి

- వండువలో జన్మభూమి గ్రామసభ బహిష్కరణ
- అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులను నిలదీసిన ఎమ్మెల్యే కళావతి



జన్మభూమి కమిటీ సభ్యులను ప్రశ్నిస్తున్న ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం:

మండలంలోని వండువలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం వాగ్వాదానికి దారితీసింది. గ్రామంలో జన్మభూమి గ్రామసభలను స్థానికులు బహిష్కరించారు. దీనిపై ప్రత్యేకాధికారి వైవీ శ్యామ్ కుమార్, ఎంపీడీఓ ఎం.చంటిబాబులకు వినతి పత్రం ఇచ్చారు. వీరికి స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మద్దతు తెలిపారు. కేవలం టీడీపీ నాయకులకే లబ్ధి చేకూరుస్తున్నారని, దీనివల్ల ప్రజలకేం ఉపయోగం లేదని ఆరోపించారు.

అందుకే తమ గ్రామంలో గ్రామసభ పెట్టవద్దని ఆందోళన చేశారు. ఇంతలో జన్మభూమి కమిటీ సభ్యులు విరుచుకుపడడంతో ఆందోళన మొదలైంది.

**మూడు గంటల పాటు..**

జన్మభూమి గ్రామసభను గ్రామస్తులతో పాటు ఎమ్మెల్యే కళావతి బహిష్కరించడంతో పలువురు జన్మభూమి కమిటీ సభ్యులు అభ్యంతరాలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే వర్గీయులు, జన్మభూమి కమిటీ సభ్యులు పరస్పర దూషణలు చేసుకున్నారు. పరిస్థితి తీవ్రంగా మారుతుండడంతో వీరఘట్టం, పాలకొండ ఎస్ఐలు జి.అప్పారావు, కె.వాసునారాయణలు ఇరువర్గాలను చెదరగొట్టారు. ఇలా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సభ వద్ద గందరగోళం జరిగింది. చివరకు గ్రామసభ నిర్వహించకుండానే అధికారులు వెనుదిరిగారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, రేషన్ డీలర్లు టీడీపీ కార్యకర్తల్లా వ్యవహరించడం దారుణమని వీరిని సస్పెండ్ చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేకాధికారి వైవీ శ్యామ్‌కుమార్‌ను కోరారు. అలాగే వాగ్వాదం జరుగుతుండగా మండల జన్మభూమి కమిటీ సభ్యుడు ఖండాపు వెంకటరమణ సభ వద్దకు వచ్చారు. గత హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఏడాది తర్వాత ఏ ముఖం పెట్టుకుని వచ్చారని ఖండాపును ఎమ్మెల్యే నిలదీశారు. దీంతో వాగ్వాదం మరింత ముదిరింది. ఆఖరకు పోలీసులు గ్రామంలో పహారా ఏర్పాటు చేయాల్సి వచ్చింది.

## ఇదే తరగ'తంటా'!



పొత్తంగి సభలో ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు



పాలకొండలో విద్యార్థుల నృత్యాలు

మందస: గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాలు ఆయా గ్రామాల్లోని విద్యార్థులకు తంటాలు తెచ్చిపెడుతున్నాయి. తరగతులు జరగాల్సిన సమయంలో అధికారులు వారిని తీసుకెళ్లి జన్మభూమి సభల్లో కూర్చోబెడుతున్నారు. మందస మండలంలో పొత్తంగి, బెల్లుపటియాల్లో బుధవారం జన్మభూమి-మన ఊరు కార్యక్రమం జరిగింది. పొత్తంగిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థినులను తీసుకొచ్చారు. వారిని సీట్లలో కూర్చోబెట్టారు. బెల్లుపటియా కార్యక్రమంలో మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకుడు బి.సోమేశ్వరరావుతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ డీవీఈఓ నుంచి జన్మభూమిలో పాల్గొనమని ప్రత్యేక ఉత్తర్వులు అందాయని, అందుకే విద్యార్థినులను తీసుకువచ్చామన్నారు.

## టీడీపీ నేతలే బహిష్కరించారు!



ప్రశ్నించిన వారిని బయటకు తోస్తున్న ఏఎస్ఐ

రాజాం: సంతకవిటి మండలంలోని ఎస్.రంగారాయపురం గ్రామంలో రామమందిరం వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన టీడీపీ నేతలే బహిష్కరించారు. మండల పరిషత్ ప్రత్యేకాధికారి కృష్ణారావు, ఎంపీడీఓ జి.వేణుగోపాలనాయుడులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, అక్కడకు చేరుకున్న టీడీపీ సర్పంచ్ ఇనుమల కృష్ణవేణితో పాటు వైస్ ప్రెసిడెంట్ ఇనుమల సీతాపతినాయుడు, టీడీపీ సీనియర్ నేత ఇనుమల భాస్కరరావులు అధికారులను నిలదీశారు. ఆరు నెలలుగా గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తుంటే అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. గ్రామానికి ఇచ్చిన ఎల్ఈడీ దీపాల్లో భారీ స్కామ్ జరిగిందని ఆరోపించారు. వీటిపై ఫిర్యాదులు చేసినా ఎవరూ స్పందించలేదన్నారు. అధికారులను ప్రశ్నిస్తున్న కొంతమందిని పోలీసులు బయటకు నెట్టే ప్రయత్నం చేశారు. చివరకు ప్రత్యేకాధికారి కలుగజేసుకుని ఉన్నతాధికారులతో మాట్లాడడంతో పాటు పంచాయతీలోని టీడీపీ నేతలకు నచ్చజెప్పడంతో తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని కొనసాగించి మమ అనిపించారు.

## 'జన్మభూమిని బహిష్కరిస్తున్నాం'



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గుమడాం వైఎస్సార్ సీపీ సర్పంచ్ ప్రతినిధి ధర్మారావు

లావేరు: మండలంలోని గుమడాం పంచాయతీలో గురువారం నిర్వహించ తలపెట్టిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని గుమడాం పంచాయతీ వైఎస్సార్‌సీపీ సర్పంచ్ దురగాసి భార్గవి, సర్పంచ్ ప్రతినిధి దురగాసి ధర్మారావులు అన్నారు. గుమడాం సర్పంచ్ ప్రతినిధి ధర్మారావు, ఉప సర్పంచ్ యాలాల శివ్వారావు, పంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకులు ముప్పిడి శ్రీరాములు, జగ్గరోతు తవిటినాయుడు, నాగం కనకరాజు, ముప్పిడి అమర్‌నాథ్‌లు బుధవారం విలేకరులతో మాట్లాడారు. పంచాయతీలో ఇళ్లు, రేషన్‌కార్డులు అర్హులకు మంజూరు చేయడం లేదని, ప్రతి పనిలోనూ వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రతి గ్రామసభలో వినతులు స్వీకరించి పథకాలు మాత్రం మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వైఖరిని నిరసిస్తూ జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించాలని నిర్ణయించామని తెలిపారు.

## ఇక్కడ ఏం చేయాలో?



భగీరథపురం గ్రామసభలో విద్యార్థులు

హిరమండలం: జన్మభూమి సభలకు ప్రజల నుంచి స్పందన కనిపించకపోవడంతో పాఠశాల విద్యార్థులను పట్టుకువస్తున్నారు. మండలంలో బుధవారం గులుమూరు, భగీరథపురంలో జన్మభూమి గ్రామసభలు సర్పంచ్‌లు రవికుమార్, రామలింగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. భగీరథపురంలో ఉదయం 11 గంటల వరకూ అధికారులు రాకపోవడంతో గ్రామసభ బోసిపోయింది. దీంతో అధికారులు అప్పటికప్పుడు సమీపంలోని పాఠశాల విద్యార్థులను తీసుకొచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పాఠశాలలో ఏకోపాధ్యాయుడు పనిచేస్తుండగా 14 మంది విద్యార్థులు ఉన్నారు. వీరంతా జన్మభూమి గ్రామసభలో పాల్గొనడంతో తరగతి గది ఖాళీగా కనిపించింది. సభలో ఏం చేయాలో తెలిక విద్యార్థులు బిక్కమొఖాలు వేశారు.

## 'మీకు ఓటేసిన ప్రజలు బాధ పడుతున్నారు'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, విక్రాంత్ తదితరులు

పాలకొండ రూరల్: అధికారంలోకి వచ్చాక ఏ పనులూ చేయక పోయినా టీడీపీ నాయకులు ప్రచారాలు మాత్రం ఆర్భాటంగా చేస్తున్నారని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పాలవలస విక్రాంత్‌లు ధ్వజమెత్తారు. వారు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల చంద్రబాబు మాట్లాడుతూ తనకు ఓటు వేయని ప్రజలు సిగ్గు పడాలని అనడం విడ్డూరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చని సీఎం, ఆ పార్టీ నాయకులు జన్మభూమి సభలకు వెళ్లడానికి సిగ్గుపడాలని వారు అన్నారు. గ్రామసభల్లో స్వీకరించిన వినతుల్లో ఎన్ని పరిష్కరించారో చెబితే అసలు సంగతి బయటపడుతుందని విక్రాంత్ అన్నారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ కనపాక సూర్యప్రకాష్, యువజన విభాగం అధ్యక్షులు లోలుగు విశ్వేశ్వరరావు తదితరులున్నారు.

## చంద్రన్న 'పవర్ కట్'!

అరసవల్లి, పోలాకి: మీ ఇంట్లో మరుగుదొడ్డి లేదా? ఉన్నా వినియోగంలో లేదా? అయితే మీ ఇంట్లో ఉన్న విద్యుత్ మీటర్ కనెక్షన్ కట్ అయిపోయినట్లే. అదేంటని ఆశ్చర్యపడుతున్నారా... ఇదే కొత్తగా జిల్లాలో అమలవుతున్న 'చంద్రన్న పవర్ కట్' పథకం. ఈ నెల 2 నుంచి ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమమే ఇందుకు వేదికగా చేసుకుని కొందరు అధికారులు పేదలపై చర్యలకు దిగుతున్నారు. ఓడీఎఫ్ గ్రామంగా ఎంపికైన గ్రామాల్లో ప్రతి ఒక్క ఇంట్లో కచ్చితంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న నేపథ్యంలో పలువురు పేద ఇబ్బందులను సైతం పట్టించుకోకుండా విద్యుత్ కనెక్షన్లు కట్ చేయించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వినడానికి కొత్తగా ఉన్న ఈ పథకం జిల్లాలో బుధవారం నుంచే అమలైపోయింది. పోలాకి మండలం రాళ్లపాడులో మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో మరుగుదొడ్డి నిర్మించలేదంటూ గ్రామంలో పలువురి ఇళ్ల విద్యుత్ కనెక్షన్లు కట్ చేయడం జిల్లా వ్యాప్తంగా చర్చలకు దారితీసింది.

**ఏకంగా 16 ఇళ్లకు పవర్ కట్**

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం జరగలేదంటూ రాళ్లపాడు గ్రామంలో ఏకంగా 16 విద్యుత్ కనెక్షన్లను కట్ చేశారు. బుధవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్లు నిర్మించని గ్రామాల్లో వెంటనే విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని ఎంపీడీఓ అలివేలుమంగమ్మ ఆదేశాలు జారీ చేశారు. దీంతో విద్యుత్ శాఖ ఏఈ భీమరాజు, లైన్‌మేన్ రాజేంద్ర ఆగమేఘాల మీద విద్యుత్ కనెక్షన్లు కట్ చేశారు. దీంతో పేదలైన 16 కుటుంబాలు తమ గోడును వెల్లడిస్తున్నా వినే వారు లేకపోయారు. పోలాకి మండలంలో ఈ కొత్త విధానం అమలు కావడంతో జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు ఆందోళనలు పెరిగిపోతున్నాయి. జిల్లాలో సుమారుగా 1.80 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు జరగాల్సి ఉంది. అయితే ఇందులో వేలాది మంది విద్యుత్ వినియోగదారులుగా ఉన్నారు. ఇలాంటి నిర్ణయాలపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల అభివృద్ధి అధికారులు చెబితే విద్యుత్ కనెక్షన్లు కట్ చేయడంపై పలువురు విద్యుత్ శాఖ అధికారులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తుండడం గమనార్హం.



రాళ్లపాడులో విద్యుత్ కనెక్షన్‌ను తొలగించిన మెండ లక్ష్మి ఇల్లు

**మాకు అలాంటి ఆదేశాలు లేవు**

మరుగుదొడ్లు నిర్మించకపోతే విద్యుత్ కనెక్షన్లు కట్ చేయమంటూ మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. అలాంటి విధానాలను మేము అమలు చేయడం లేదు. మండలాల్లో ఇలాంటి నిర్ణయాలు, చర్యలు తీసుకోవద్దంటూ మా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నాం. విద్యుత్ శాఖ అధికారులు ఇలాంటి చర్యలు చేపట్టకూడదు.

- దత్తి సత్యనారాయణ, ఎస్ఈ

## సంక్రాంతి సంబరాలు గోడ పత్రిక విడుదల

**గార:** మండలంలోని పోర్టు కళింగపట్నం పంచాయతీలో ఈ నెల 14,15, 16 తేదీల్లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు గోడపత్రికను స్థానిక సర్పంచ్ మైలపల్లి లక్ష్మీజనార్దన్‌తో పాటు సంక్రాంతి సంబరాల నిర్వహణ కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ దత్తతదారుడు కెప్టెన్ జనార్దన్ మాట్లాడుతూ 14, 15 తేదీల్లో భోగి రోజున గ్రామీణ క్రీడలు, 15వ తేదీన ఉదయం ముగ్గుల పోటీలు, గాలిపటాలు, 16వ తేదీన ఇటీవల నిర్వహించిన బీచ్ ఫెస్టివల్ మాదిరిగా 10 మంది సినీ కళాకారులచే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు, బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు.

## జాతీయ స్థాయి కళా ఉత్సవ్‌కు నీరజ బృందం



నీరజ బృందంతో విద్యార్థులు

**శ్రీకాకుళం రూరల్:** శ్రీకాకుళంలోని టీపీఎం స్కూల్‌కు చెందిన 8 మంది విద్యార్థినులు, నృత్య దర్శకురాలు డాక్టర్ టి.నీరజతో కలిసి జనవరి 3 నుంచి 6వరకూ భోపాల్‌లో జరగనున్న జాతీయ స్థాయి కళాఉత్సవ్ పోటీలకు బయలుదేరినట్లు నృత్య దర్శకురాలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు ఆ బృందం ఎంపికకాడంతో జాతీయ స్థాయి పోటీలకు బయలుదేరారు.

## 'ఏం అర్హత ఉందని మాదారపును జన్మభూమి వేదికపైకి ఎక్కిస్తున్నారు?'


మాట్లాడుతున్న సాధు వైకుంఠరావు

**శ్రీకాకుళం అర్బన్:** జన్మభూమి–మాఊరు కార్యక్రమ వేదికపైకి శ్రీకాకుళం టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్‌ను ఏ ప్రాతిపదికన ఎక్కిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జన్మభూమి–మాఊరు కార్యక్రమం తొలిరోజునే టీడీపీ రంగు, ఎమ్మెల్యే రుచి, అవినీతి కంపు ప్రజల కళ్ల ముందు కనిపించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ వేదికల మీద అధికారులతో కూర్చుండడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి టి.కామేశ్వరి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు పేరుతో జన్మభూమి కమిటీలు వేశారని, అర్హులైన లబ్ధిదారులకు మాత్రం ఈ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. సమావేశంలో పార్టీ నేతలు కోరాడ రమేష్, పడపాన సుగుణారెడ్డి, అల్లిబిల్లి విజయ, గుడ్ల మల్లేశ్వరరావు, చిట్టి రామారావు, రాజారావు పాల్గొన్నారు.

## సాక్షి సినిమా

| | |
|---|---|
| సూర్యమహల్: హలో | జూమంజీ |
| చంద్రమహల్: | రామకృష్ణ: జవాన్ |
| ఒక్క క్షణం | మారుతి: ప్రాజెక్టు జెడ్ |
| ఎస్వీసీ: ఎంసీఏ | కిన్నెర: టూ కంట్రీస్ |
| సరస్వతీమహల్: | కీర్తన: జూమంజీ |

# నరకప్రాయంగా లంకాం రోడ్డు


రోడ్డు మీద ఎక్కడికక్కడే మెటీరియల్స్

**శ్రీకాకుళం రూరల్:** లంకాం పంచాయతీ పరిధి రోడ్డు భయానకంగా మారింది. గ్రామానికి వెళ్లడానికి ఇదే ప్రధాన దారి కావడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై ఎక్కడికక్కడే వెట్‌మిక్స్ పిక్కలు రోడ్డంతా విచ్చలవిడిగా పారబోశారు. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికే ఈ గ్రామానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ డిజాస్టర్ రికవరీ ప్రాజెక్టు కింద (హుద్‌హుద్ నిధులు) రూ.50లక్షలు నిధులు మంజూరు చేశారు. వాటి ద్వారా అరకొరగానే పనులు చేశారు తప్ప పూర్తిస్థాయిలో పనులు చేయలేదు.

ఇటీవలే ఇద్దరు యువకులు ఈ గ్రామం గుండా ద్విచక్రవాహనంపై ఒక్కసారిగా దూ సుకుపోవడంతో వెట్‌మిక్స్ కారణంగా ప్రమాదానికి గు రయ్యారు. వీటిని ఇలాగే ఉంచేస్తే మరిన్ని ప్రమాదాలు జరుగుతాయని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

### మూడుచక్రాల బండితో వెళ్లాలంటే భయం

నేను దివ్యాంగుడిని. నా మూడు చక్రాల బండితో మా గ్రామం గుండా రోడ్డు దాటాలంటే నాకు భయమేస్తోంది. సగం దూరంలోకి వెళ్లే సరికి ఎక్కడ పంక్చర్ అవుతుందోనని భయమేస్తోంది.

– గుండ షణ్ముఖరావు, లంకాం గ్రామం



### లేబర్స్ లేక పనులు ఆలస్యం

రోడ్డు పనులు పూర్తి చేయడానికి సరిపడినంత లేబర్స్ దొరకడం లేదు. దీంతో కొంత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వెట్‌మిక్స్ రోడ్డుపై తారురోడ్డు వస్తోంది. కాస్త సమయం పడుతుంది.

– మహంతి, ఏఈ శ్రీకాకుళం సర్కిల్

# 'ఎస్సీ ఉప కులాలను మోసం చేయడం తగదు'


మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

**శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):** ఎస్సీ వర్గీకరణ చేయాలని 23 ఏళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు, ఉపాధ్యక్షులు రాణా శ్రీనివాస్‌మాదిగ, జిల్లా అధ్యక్షుడు దాసరి తిరుమల మాదిగ, శంకర మాదిగలు మండిపడ్డారు. ఈ మేరకు శ్రీకాకుళం నగరంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్‌తో ఉపకులాలలైన వారికి విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయనే ఆలోచనలో ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారని తెలిపారు. టీడీపీ 2014 ఎన్నికల హామీల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక విస్మరించడం సరికాదన్నారు. నేడు జిల్లాకు రానున్న సీఎంకు ఈ మేరకు విజ్ఞప్తి చేస్తామన్నారు. తక్షణమే మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బానుగిరి ప్రసాద్, గొంటి పోలయ్య, సవలాపురపు సిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష పదవిపై హర్షం

**గార:** ఎచ్చెర్ల నియోజకవర్గం మురుండపాడు గ్రామానికి చెందిన నక్క కృష్ణను వైఎస్సార్ సీపీ విజయనగరం పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడంపై వైఎస్సార్‌సీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు గొండు రఘురాం, పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ముంజేటి కృష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్ పీస శ్రీహరిరావు, సర్పంచ్‌లు అంబటి అంబికా చినబాబు, శిమ్మ ధర్మరాజు, ఎంపీటీసీ సభ్యుడు యాళ్ల నారాయణమూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. నక్క కృష్ణను కలిసి వ్యక్తిగతంగా అభినందనలు తెలిపారు.

# ఓడీఎఫ్ పంచాయతీపై సర్వే


సర్వేలో పాల్గొన్న తహసీల్దార్ సింహాచలం, ఇతర అధికారులు

**గార:** మండలంలోని పోర్టు కళింగపట్నం పంచాయతీని ఓడీఎఫ్ పంచాయతీగా నిర్ణయించేందుకు అధికారులు సర్వే చేశారు. తహసీల్దార్ ఆర్వేపల్లి సింహాచలం ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. ఇప్పటివరకు 6 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయితే ఆరుబయట మలవిసర్జనరహిత గ్రామంగా ప్రకటిస్తామని అధికారులు తెలియజేశారు. తహసీల్దార్ సింహాచలం మాట్లాడుతూ మహిళలు తమ ఆత్మగౌరవం కోసం తప్పకుండా మరుగుదొడ్లు వినియోగించాలని ఆయన కోరారు. పరిశీలనలో సర్పంచ్ మైలపల్లి లక్ష్మీజనార్దనరావు, ఆర్ఐ డి. రామకృష్ణ, దత్తతదారుడు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం పోలీసు అధికారుల నంబర్లు

| | |
|---|---|
| జిల్లా ఎస్పీ | – 9440795800 |
| ఓఎస్‌డీ | – 9440795801 |
| శ్రీకాకుళం డీఎస్పీ | – 9440795803 |
| ఒకటోపట్టణ సీఐ | –9440795806 |
| ఒకటోపట్టణ ఎస్ఐ | –9440795818 |
| రెండోపట్టణ సీఐ | – 9440795819 |
| ఒకటోపట్టణ పోలీస్‌స్టేషన్ | 08942–222333 |
| రెండోపట్టణ పోలీస్‌స్టేషన్ | 08942–222128 |
| జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ కార్యాలయం | 08942–222508 |
| అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ | 08942–222514 |
| ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ (ఆర్ఐ) కార్యాలయం | 08942–281859 |
| శ్రీకాకుళం డీఎస్పీ కార్యాలయం | 08942–223479 |
| ఒకటో పట్టణ సీఐ పోలీస్‌స్టేషన్ | 08942–222506 |
| శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్ | 08942–221451 |
| గార పోలీస్‌స్టేషన్ | 08942–233133 |
| మహిళా పోలీస్‌స్టేషన్ | 08942–229780 |
| ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ | 08942–223066 |
| డీసీఆర్‌బీ కార్యాలయం | 08942–226533 |

# 'ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

**శ్రీకాకుళం అర్బన్:**

ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ఆర్టీసీ యాజమాన్యం పరిష్కరించాలని ఆర్టీసీ గుర్తింపు సంఘమైన ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా శ్రీకాకుళంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా బుధవారం ఎన్ఎంయూ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలేనిరాహారదీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయూ రీజనల్ అధ్యక్షుడు వై.అప్పయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ అప్పన్నకు మెమొరాండం ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఈ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపలేదన్నారు. దీనికి నిరసనగానే రిలేనిరాహారదీక్ష చేశామని చెప్పారు. కార్యక్రమాన్ని శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల కార్యదర్శులు వి.శాంతరాజు, కె.కె.రావులు ప్రారంభించారు.

బుధవారం చేపట్టిన రిలేనిరాహారదీక్షలో ఎస్ఎస్ నారాయణ, వివిఎన్.రాజు, యూజీవిఎన్ రావు, వివిఎస్ రావు, సీహెచ్ఎస్ నారాయణ, ఎస్ఎస్ రావు, పి.రమణ, ఎండిఎం రావు, వివిఎస్ బాబు, కె.ఆర్.ప్రసాద్‌తో పాటు మరికొందరు పాల్గొన్నారు.

సాక్షి
శ్రీకాకుళం | గురువారం | జనవరి | 4 | 2018
Portal Updates:
www.sakshieducation.com
→ Current Affairs (EM) September, October & November PDFs
→ Air Force Common Admission Test 2017 Notification Details
→ AP & TS Tenth and Inter Material and Model Papers Available
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..vidya@sakshi.com

# ‘ఉమ్మెత్త’ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.





## విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

### మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్టశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని ‘హైలస్’ అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని ‘వల్కలం’అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని ‘దవ్వ’ అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని ‘గ్లామెరూలస్’ అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

### మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

### మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను ‘యురేమియ’ అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే ‘హిమోడయాలసిస్’ అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

### గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

### ముఖ్య ప్రశ్నలు-జవాబులు

**1.** మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
***ఉదా:*** పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
**ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:**
***ఉదా:*** ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

**2.** జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో ‘స్కోపాలమైన్’ అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
**అత్తిపత్తి:** తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

**3.** మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** $CO_2$, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

**4.** మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


**కావాల్సిన పదార్థాలు:** మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

***పరిశీలనా విధానం:***
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

***ఫలితాలు:***
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


**5.** విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

**6.** కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి




జ.

| జీవిపేరు / వర్గం | విసర్జక వ్యవస్థ |
|---|---|
| ప్రోటోజోవా | కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా |
| అనెలిడా | నెఫ్రీడియా |
| ఆర్థ్రోపొడ | హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు |
| మానవుడు | మూత్రపిండాలు |

# How is the girl related to the boy?

## BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

### First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

### Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

### MODEL PROBLEMS



**BANK**
**POs, Clerks**
***Special***
**Reasoning**

**1.** Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

**2.** Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

**3.** Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

**4.** Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

***Directions (5-6): Study the following information carefully and answer the questions given below:***

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

**5.** If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

**6.** How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

***Directions (7-11): Study the following information carefully and answer the questions given below:***

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

**7.** If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

**8.** If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

**9.** How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

**10.** If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

**11.** Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

*Prepared By:*
**N. Nagireddy,** *Subject Expert*

## Key & Explanation

**1)** My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

**2)** His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4

**3)** My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

**4)** Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4

***(5-6):***
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / $S^+$
∴ U is the daughter of Y ⇒ Y / \ S —— U (+ –)
Y is the only child of D and D is married to X ⇒ D ⇔ X / Y
D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations

X ⇔ D —— P
(+) | (–) (?)
Y
(?)
S —— U
(+) (–)

**5)** If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3

**6)** 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

***(7-11):***
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.
P ⇔ —— R
– / + –
Q
⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.
S
/ ⇔ T
+ –
U is the father of only R and V. Therefore V got married to P.
U
+
P ⇔ V R
+ –
Q
U doesn't have any sibling means U should get married to T.
S
U ⇔ T
–
P ⇔ V R
– + –
Q
–
R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

**7)** If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

**8)** T = 54 P = 24
∴ P + T = 78 ***Ans:*** 2


**9)** T is the grandmother of Q. ***Ans:*** 1

**10)** If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R ***Ans:*** 3

**11)** Both P and Q are younger than V ***Ans:*** 4

నాన్నా చెప్పవా

## మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

## అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

**ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి**



| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| F | S | K | A | T | I | N | G | H | O | C | K | E | Y | V |
| V | U | S | B | J | T | M | P | W | O | L | P | T | D | W |
| P | T | N | P | B | O | O | T | S | F | Y | S | A | L | T |
| S | N | O | W | M | A | N | Y | C | C | S | T | O | R | M |
| E | F | W | T | Z | L | S | E | I | R | R | U | L | F | S |
| S | F | M | L | E | E | L | Y | E | O | Y | Y | D | N | E |
| E | O | O | M | E | M | I | A | U | M | A | V | O | I | R |
| K | G | B | S | W | O | P | S | B | L | F | W | G | H | U |
| A | N | I | H | V | B | P | A | P | W | B | M | N | S | T |
| L | I | L | O | B | B | E | N | N | L | O | L | I | K | P |
| F | D | E | V | D | U | R | D | O | Q | U | N | H | I | L |
| X | I | N | E | D | B | Y | W | W | X | J | P | S | I | U |
| Z | L | K | L | N | I | E | L | D | T | L | D | I | N | C |
| F | S | V | V | L | R | K | T | F | I | R | D | F | G | S |
| T | S | C | R | A | P | E | R | J | W | W | H | I | T | E |

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి






ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

శ్రీకాకుళం | గురువారం | జనవరి | 4 | 2018

సాక్షి

# మాస్టర్స్ అథ్లెటిక్స్ పోరుకు రంగం సిద్ధం



- రేపటి నుంచి 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు
- ముస్తాబైన శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానం
- 13 జిల్లాల నుంచి వెటరన్ క్రీడాకారుల ప్రాతినిధ్యం
- మొత్తం 1200 మంది వరకు హాజరు
- పోటీల విజయవంతానికి 14 కమిటీల నియామకం
- నేడు జిల్లాకు చేరుకోనున్న వివిధ జిల్లాల క్రీడాకారులు

## 12 ఏజ్ కేటగిరీలు.. 20 ఈవెంట్స్

ఈ పోటీల్లో 35ప్లస్, 40, 45, 50, 55, 60 65, 70, 75, 80, 85, 90ప్లస్ ఏళ్ల మధ్య 12 వయో కేటగిరిల్లో పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు జరుగనున్నారు. ఈ పోటీల్లో 100, 200, 400, 800, 1500, 5వేలు, 10వేలు మీటర్ల పరుగు పందాలు, 5కె వాక్, 10కె వాక్, లాంగ్‌జంప్, హైజంప్, ట్రిపుల్‌జంప్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో, హేమర్‌త్రో, 110, 400మీటర్ల హార్డిల్స్, పోల్‌వాల్ట్ తదితర ఈవెంట్స్‌లో పోటీలు జరగనున్నాయి.



లాంగ్‌జంప్ కోర్టు కోసం ఏర్పాట్లు సిద్ధం

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు రంగం సిద్ధమైంది. కింజరాపు ఎర్రన్నాయుడు మెమోరియల్ పేరిట శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ఈనెల 5 నుంచి 7 వరకు 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు దాదాపుగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీకాకుళం జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాప్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల వేదికగా జరుగనున్న ఈ పోటీలకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. 35 నుంచి 90 ఏళ్ల మధ్య వయస్కులకు జరిగే ఈ పోటీల కోసం వే ఫౌండేషన్ సీఈఓ గుంటా స్వామి పర్యవేక్షణలో మాస్టర్స్ అథ్లెటిక్స్ సంఘ ముఖ్య ప్రతినిధులు చల్లా శ్రీనివాసరావు, ఎండి ఖాసీంఖాన్, ఎండీ రజయా, బొడ్డేపల్లి నారాయణరావు, పాలకొండ అప్పారావు, చల్లా జగదీష్, ఎం.వాసుదేవాచారి, డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్‌లు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

### 13 జిల్లాలు.. 1200 మంది ప్రాతినిధ్యం

ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి 1000 మంది వరకు హాజరుకానున్నారు. ఇందులో 300 మంది వరకు మహిళలు ఉన్నారు. టెక్నికల్ అఫీషియల్స్‌గా మరో 60 మంది, అథ్లెటిక్స్ కోచ్‌లు, జిల్లా సంఘ ప్రతినిధులు, పీఈటీలు, వలంటీర్లు ఇలా మొత్తం 1200 మంది హాజరవుతున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. పోటీలకు హాజరయయ్యే పురుషులకు ఆర్ట్స్ కళాశాల కొత్త భవనంలో వసతి కల్పిస్తుండగా.. మహిళలకు అదే ప్రాంగణంలో ఉన్న గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్(వైటీసీ)లో వసతి కల్పిస్తున్నారు. పరిశీలకులు, అఫీషియల్స్‌కు స్థానికంగా హోటళ్లలో బస కల్పిస్తున్నారు. వైటీసీ ఎదురుగా భోజన సౌకర్యాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసుల పహారాతోపాటు మెడికల్ సిబ్బందిని, ఆంబులెన్స్‌ను అందుబాటులో ఉంచనున్నారు.

### 14 కమిటీల నియామకం..

ఈ పోటీల విజయవంతానికి 14 కమిటీలను ఇప్పటికే నియమించారు. ఆర్గనైజేషన్, ఇన్విటేషన్, రిసెప్షన్, రిజిస్ట్రేషన్, స్టేజ్, సెర్మోనియల్, కల్చరర్, ట్రాన్స్‌పోర్ట్, టెక్నికల్, అకామిడేషన్, బోర్డింగ్, రికార్డ్–సర్టిఫికెట్లు, ప్రెస్–కమ్యూనికేషన్స్, వలంటీర్స్ కమిటీలను నియమించారు. ముఖ్యమైన కార్య నిర్వహణ కమిటీకి కన్వీనర్‌గా వే ఫౌండేషన్ ఫౌండర్ సీఈఓ గంటా స్వామి, గౌరవ చైర్మన్‌గా క్రీడల మంత్రి కొల్లు రవీంద్ర, చైర్మన్‌గా ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు వ్యవహరిస్తున్నారు. మంత్రులు అతిథులుగా రానున్నారు. థింసా నృత్యంతోపాటు పలు కల్చరర్ కార్యక్రమాలను మార్చ్‌ఫాస్ట్ కోసం పక్కాగా చర్యలు తీసుకుంటున్నారు. పోటీలను విజయవంతం చేయాలని డీఎస్‌డీఓ శ్రీనివాస్ కోరారు.

### నెల రోజులుగా ఏర్పాట్లు



గత నెల రోజులుగా స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌కు ఏర్పాట్లు చేస్తున్నాం. ట్రోఫీని ఇప్పటికే మంత్రి అచ్చెన్న చేతులమీదగా ఆవిష్కరించాం. శాప్ సహాయ సహకారాలను కోరాం. ఇప్పటికీ శాప్ నుంచి నిధులు రాకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. నాణ్యమైన పతకాలను ఢిల్లీ నుంచి తెప్పిస్తున్నాం. మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. ముఖ్యంగా వేదికతోపాటు వసతి, భోజనాలకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా మాస్టర్స్ క్రీడాకారులకు ట్రాక్‌షూట్‌ను అందజేస్తున్నాం. పోటీల్లో పాల్గొంటున్న అన్ని జిల్లాల వారికి టీషర్ట్స్‌ను అందిస్తున్నాం. జిల్లాకు పేరు తీసుకొచ్చే ఈ పోటీలకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

– గంటా స్వామి, మీట్ కన్వీనర్, వే ఫౌండేషన్ ఫౌండర్ సీఈఓ



విశాఖలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయినిగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న కోష్ట ఉపాధ్యాయురాలు గౌరీశ్వరి



ఇందిరామణి, హెచ్‌ఎం, ఏవీఎన్ నగర పాలక ఉన్నత పాఠశాల,శ్రీకాకుళం



యు.మహేశ్వరి, ఐఈఆర్‌టీ, ఆర్.ఆమదాలవలస



జ్యోతి, కేజీబీవీ ఉపాధ్యాయిని, పోలాకి



హైమావతి, మురపాక కేజీబీవీ ప్రత్యేకాధికారి



జయలక్ష్మి, ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ



బొడ్డేపల్లి సుబ్బమ్మ, హెచ్‌ఎం పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాల



సన్యాసమ్మ, శ్రీకాకుళం కేజీబీవీ పీఈటీ

# వన్‌స్టాప్ సెంటర్ పరిశీలన

శ్రీకాకుళం పాతబస్టాండ్: రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో గల వన్‌స్టాప్ సెంటర్‌ను బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రానికి ఇటీవల వచ్చిన కేసులు, వాటి వివరాలు తెలుసుకున్నారు. యాసిడ్ దాడుల కేసులపై ఆరా తీశారు. అయితే రిమ్స్‌కి అలాంటి కేసులు రాలేదని అక్కడివారు చెప్పారు. 2017 ఆగస్టు నుంచి న్యాయవాదిని మహిళా సంక్షేమ శాఖ నియమించలేదని, అందువల్ల గృహహింస కేసులు దాఖలు చేయడం లేదని తెలిపారు. న్యాయవాది నియామకానికి చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు.



రిమ్స్‌లో వన్‌స్టాప్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్యామలాదేవి

# క్రీడల ద్వారా రాష్ట్ర ఔన్నత్యాన్ని చాటాలి

- రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభంలో లకిరెడ్డి బాలిరెడ్డి

మైలవరం : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని, క్రీడాకారులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర ఔన్నత్యాన్ని ఇతర రాష్ట్రాల్లో తెలియజేయాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి అన్నారు. మైలవరం డాక్టర్ హనిమిరెడ్డి స్టేడియంలో ప్రారంభమైన 3వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌లను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మధ్య సోదరభావాన్ని పెంపొందించాలన్నారు. ప్రతిభతో గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం వైస్ ప్రెసిడెంట్ డి.జగన్నాథరెడ్డి, కార్యదర్శి మలిరెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. ముందుగా అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 13కుగాను 10 జిల్లాల క్రీడాకారులు మాత్రమే పాల్గొన్నారు. రెండవ రోజు బుధవారం కడప, తూర్పుగోదావరి జిల్లాల మధ్య జరిగిన పోటీలో కడప 1–0 గోల్‌తో విజయం సాధించింది. నెల్లూరు, పశ్చిమ గోదావరి మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా మిగిలింది. కృష్ణా జిల్లా ప్రకాశం జిల్లా మధ్య హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జిల్లా ప్రకాశంపై 1–0 గోల్‌తో విజయం సాధించింది. చిత్తూరు జిల్లా కర్నూల్‌పై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది. తూర్పు గోదావరి జిల్లా గుంటూరు జిల్లాపై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది, నెల్లూరు జిల్లా తూర్పు గోదావరి జిల్లాపై 1–0 గోల్‌తో విజయం సాధించింది.

# 7న టెక్కలిలో జిల్లా స్థాయి చెస్ పోటీలు

టెక్కలి: ఈ నెల 7న టెక్కలి అంబేడ్కర్ భవన్‌లో జిల్లా స్థాయిలో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.భీమారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి జరగబోయే ఈ పోటీల్లో అండర్ –9, 11, 13 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 99125 59735 ఫోన్ నంబరుకు సంప్రదించాలని ఆయన కోరారు.



## ఉషోదయాన..

అరుణారుణ కిరణాల వెలుతురులో వేట ఆరంభిస్తారు. సూర్యుడితో పాటే అలుపెరుగని సాగర యాత్ర సాగిస్తారు. ప్రాణాలు ఫణంగా పెట్టి ధారబోసి వేట వేస్తారు వీరు. వజ్రపుకొత్తూరులోని శివసాగర్ బీచ్‌లో గంగపుత్రుల వేట సన్నాహక దృశ్యం సాక్షి కెమెరాకు ఇలా చిక్కింది.

-కాశీబుగ్గ, వజ్రపుకొత్తూరు రూరల్

## చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

## డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

## ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

## 'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

## మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



**పలమనేరు:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

**వినతులు వింటూ..**



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• **జ'గ'నానందం!**



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• **ప్రగతి సారథి నీవే**



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• **పోటెత్తిన అభిమానం**



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• **రాఖీ బంధం**



• **ఆప్యాయ పలకరింత**



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం



చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




# రైతు బతుకుల్లో...

# పాలు పొంగిస్తా!





మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి